# వైసిపి ఫేక్ ప్రచారం మానుకోవాలి




**కారుమంచి బాలిక ఘటనపై గోప్యంగా నిష్పక్షపాతంగా విచారణ**

**పరామర్శ పేరుతో వైసిపి నేతలు నీచరాజకీయాలు సిగ్గుచేటు**

**ప్రజలు ఛీ కొట్టినా సురేష్‌కు ఇంకా సిగ్గు రాలేదు**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసిపి ఫేక్ ప్రచారం మానుకోవాలని, కారుమంచి బాలిక ఘటనపై గోప్యం గా నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ కారు మంచి ఘటనలో బాలిక భవిష్యత్ దృష్ట్యా గోప్యంగా నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. కానీ వైసీపీ నేతలు పరామర్శ పేరుతో రిమ్స్ వద్ద చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించడం దుర్మార్గం అన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేస్తున్న అధికారులను బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. వైసీపీ హయంలో మహిళలపై 2 లక్షలకు పైగా అఘాయిత్యాలు జరిగితే ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. దిశ లేని దిశ చట్టం పేరుతో మహిళలను మోసం చేసింది జగన్ కాదా అన్నారు. మొన్న చిత్తూరు జిల్లాలో తమ కూతురిపై అత్యాచారం జరగలేదని తల్లిదండ్రులు చెబుతున్నా, వైసీపీ నేతలు అఘాయి త్యం జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేశారు. వైసీపీ నేతలు తమ రాజకీయ లబ్ధి కోసం బాలికల గౌరవానికి భంగం వాటిల్లేలా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. వైసీపీ నేతలు ఇకనైనా ఫేక్ ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ నేతల్లాగా తప్పుడు రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. ఆదిమూలపు సురేష్‌ను నియోజకవర్గ ప్రజలు ఛీకొట్టినా తన తీరులో మార్పురాలేదని ఆయన ఎద్దేవా చేశారు.

# న్యూజిలాండ్‌లో బిజీగా గడిపిన ఏలూరి, వేగేశన



8 లో...







## రెండో జాబితాలో ముగ్గురు అదృష్టవంతులు

**ఎన్డీయే నామినేటెడ్ పదవుల జాబితాలో జిల్లాలో ముగ్గురికి చోటు**

**రెండు టిడిపికి, ఒకటి జనసేనకి పదవులు కేటాయింపు**

**ఏపి అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్‌గా మారెడ్డి శ్రీనివాసరెడ్డి**

**ఏపి కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా తేజస్వి**

**ఏపి మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జనసేన విజయ్‌కుమార్**

3 లో...






## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



రేపల్లే, మేజర్‌న్యూస్: ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ అధికారి 90 రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం రేపల్లె నవంబర్ 9, 10 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించారు. ఎలెక్షన్ కమీషన్ వారి ఉత్తర్వులు ప్రకారం శనివారం స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించు నిమిత్తం రేపల్లె మండలం పెనుమూడి, రేపల్లె అర్బన్, చెరుకుపల్లి, నందు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఉదయం 10. గం.నుండి సాయంత్రం వరకు వచ్చే క్లెయిమ్స్ తీసుకొనవలసిందిగా రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ జాబితా నందు తప్పులను మరొకసారి చూసుకొని సవరణ చేయవలసిందిగా బూత్ లెవెల్ అధికారులకు ఆర్డీవో రామలక్ష్మి తగు సూచనలు చేశారు. ఆర్డిఓ వెంట మండల తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## రవి కుమార్, రమేష్ జన్మదిన సందర్బంగా అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం నాయకులు, నరసరావుపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడియాల రమేష్ జన్మదినంను దర్శిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి సుబ్బు ఆధ్వర్యంలో దర్శి కురిచేడు రోడ్ లోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం,పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచ్ మాగం సుబ్బారావు,మారం శ్రీనివాస్ రెడ్డి ఊరిబిండి మధు,మాదాసు నాగరాజు, ఆరికొండ చందు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## రమేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: నరసరావుపేట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, టిడిపి నాయకులు కడియాల రమేష్‌కు దర్శి టిడిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరసరావుపేటలోని రమేష్ నివాసంలో ఆయనను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు,టిడిపి సీనియర్ నాయకులు. జూపల్లి కోటేశ్వరరావు. వీరారావు. శ్రీను కలసి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించారు.బల్లికురవలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంత్రి రవి కుమార్ జన్మదిన వేడుకలును నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి రవికుమార్ జన్మదిన వేడుకలును నిర్వహించారు. కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు కొండేటి ఇజ్రాయిల్,దూళిపాళ్ళ రామ గోవింద్, దద్దాల అంజయ్య, పుచ్చకాయల వెంకటరావు, దర్శి హనుమంతరావు, రాంబాబు, గొట్టిపాటి శంకర్ పాల్గొన్నారు.

# ఏపీ కార్పొరేషన్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు



రేపల్లే, మేజర్‌న్యూస్: నూతనంగా ఎంపికైన చైర్మన్‌లు పదవులకు వన్నె తెచ్చే విధంగా బాధ్యతగా విధులు నిర్వహించాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ కోరారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటేడ్ పదవుల రెండో జాబితాలో ఏపీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌లుగా ఎంపికైన నాయకులకు మహేష్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పార్టీ కోసం పని చేసిన వారిని ప్రోత్సహించే విధంగా వివిధ కార్పొరేషన్ చైర్మన్ లగా ఎంపిక చేయటం హర్షనీయం అన్నారు. ఈ మేరకు జనసేనపార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి మంగళగిరి ఇంఛార్జి, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ మంగళగిరి ఇంఛార్జ్‌గా ఉంటూ, 2019,2024 సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతును తెలియజేసిపార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అను కొనియాడారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడి పని చేసిన నాయకులను గుర్తించి పదవులకు ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అమర సైనికుడు యశ్వంత్ రెడ్డి సోదరుని వివాహ వేడుకలో తాంత్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: శౌర్య చక్ర అవార్డు గ్రహీత అమర సైనికుడు స్వర్గీయ జస్వంత్ రెడ్డి సోదరుడు యశ్వంత్ కుమార్, చాందినీల వివాహ వేడుక శుక్రవారం రాత్రి బాపట్ల లోని దరివాద కొత్త పాలెంలో జరుగగా ఆ వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాంత్ర సాంబశివరావు. అమర వీరుడు జస్వంత్ రెడ్డి ఈ లోకంలో లేక పోయినా వారి కుటుంబానికి సుఖ దుఃఖాలలో అన్ని విషయాలలో బాపట్ల మాజీ సైనికులు అండగా ఉంటాము అని ఎంపీటీసీ తాంత్ర భరోసా ఇచ్చారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన తమ కుమారుడు స్వర్గీయ జస్వంత్ రెడ్డి స్థానంలో ఇంత మంది మాజీ సైనికులు నిలబడటం సంతోషదాయకం అని జస్వంత్ రెడ్డి తల్లితండ్రులు సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, ట్రెజరర్ పువ్వాడ యల్లమ ంద, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, రుక్మధర రావు, అబ్దుల్ రెహమాన్, సింగయ్యా, ఉరీడ నాగరాజు, ఏం. సాంబశివరావు, బసివి రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా చిలకలపూడి



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా రేపల్లె మండలం లంకెవాని దిబ్బ పంచాయితీ సర్పంచ్ చిలకలపూడి పాపారావు నియమితులయ్యారు ఆంధ్ర రాష్ట్ర సర్పంచుల సంఘానికి అధ్యక్షులుగా ఉంటూ వైసీపీ పార్టీకి ఎన్నికలకు ఏడాది ముందే రాజీనామా చేసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో పవన్‌కళ్యాణ్ సమక్షంలో పాపారావు చేరారు. పార్టీలో చేరి అవినీగడ్డ నియో జవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసి మండలి బుద్ధ ప్రసాద్ విజయానికి కృషి చేశారు. రేపల్లె రూరల్ మండలం నిజాంపట్నం మండలాల్లో మత్స్యకార సామాజిక వర్గ ప్రజల ను జనసేన క్యాడర్‌ను టిడిపికి ఓటు వేసేలా కృషిచేసిన పాపారావును జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తూ నామి నేటెడ్ పదవుల రెండో జాబితాలో అవకాశం తగ్గడం అది తీరప్రాంత వాసికి చైర్మన్ పదవి రావడం మత్స్యకార సామాజికవర్గం తీర ప్రాంత వాసులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ మతోన్మాద విధానాలు ఆపాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్-మతోన్మాద విధానాలు ఆపకపోతే పాత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి విమర్శించారు.శనివారం సిపిఎం రేపల్లెపట్టణ 2వమహాసభ మైనేని.సీతారామయ్య కళ్యాణ మండపంలో జరిగింది.ఈ మహాసభకు కామ్రేడ్ అమిరినేని.లక్ష్మయ్య ప్రాంగణముగా నామకరణం చేయటం చేశారు. అధ్య క్షవర్గంగా సిపిఎం నాయకులు కేవీ.లక్ష్మణరావు,వై.కిషోర్ లు వ్యవహరించారు.మహాసభలు ప్రారంభానికి ముందు సీనియర్ సభ్యులు యార్లగడ్డ.శివయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కాలంలో అమరులైన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రేపల్లె తాలూకా సినియర్ సభ్యులు అమిరినేని.లక్ష్మయ్యలకు,ఈ3సం మహసభ కాలంలో చనిపోయిన అనేకమంది సిపిఎం నేతలు,వామపక్ష పార్టీల నాయకులకు సంతాపం తెలియచేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ంతో అంటగాగుతున్నా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల హామీ సూపర్ సిక్స్ అమలు చేయడం చేతకాక ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల్లోనే పెద్ద ఎత్తున భారాలను వేస్తుందని,ధరలుపెంపుదల,విద్యుత్ ట్రూప్ చార్జీలు 15నెలల పాటు 7000కోట్లు వసూలు చేయ టం ప్రజలను మోసం చేయటమే అన్నారు. దేశవ్యాప్తంగా ధరలు తగ్గించాలని సిపిఎం పిలుపులో భాగంగా నవంబర్ 14వ తేదీన బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు

## కదిరిబాబురావు వ్యవసాయ విద్యార్థుల ఉచిత వైద్య శిబిరం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమవిద్యాభ్యాసనలో వ్యవసాయ విశ్వవిద్యా లయం అదేశాల మేరకు నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా శనివారం శిలంవారిపల్లె గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసంద ర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యసిబ్బంది ద్వారా ఉచితంగా గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసం దర్భంగా పలువురు మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అదేవిధంగా వ్యవసాయ విద్యలో తాము నేర్చుకున్న వ్యవసాయ పరిజ్ఞానాన్ని పరిసర గ్రామాల్లో రైతుల కు పంటలు వేయడం తెగుళ్ల నివారణ, పంటలు అధికదిగుబడి సాధించ డానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఇతర వ్యవసాయ విధానం గురించి అవగా హన కల్పించాలని గ్రామస్థులు వ్యవసా య విద్యార్థులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఇంచార్జి, అసిస్టెం ట్ ప్రొఫెసర్ శ్రీవిద్య, వైద్య సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సభ్యత్వం తీసుకోవాలి: శివ కృష్ణ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతి టిడిపి కార్యకర్త నూతన టిడిపి సభ్యత్వం తీసుకోవాలి అని క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ అన్నారు. రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని కనగాల గ్రామంలో శనివారం ఉయ్యూరు శివకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నూతన సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం వంద రూపాయలు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తించే విధంగా ప్రణాళిక మన పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కల్పించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐటిడీపీ అధ్యక్షులు దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కలిగి ఉంటే చర్యలు తప్పవు



రేపల్లే, మేజర్‌న్యూస్: అక్రమ మద్యం కలిగి ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దివాకర్ హెచ్చరించారు. శనివారం రేపల్లె మండల పరిధిలోని గంగడిపాలెం గ్రామానికి చెందిన లంకె కృష్ణ మోహన్ వద్ద అక్రమ మద్యం ఉందని గుర్తించి అతనిని పట్టుకున్నారు. అతని వద్ద నుంచి బెంగళూరు విస్కీ బాటిల్స్ 15 (180ఎం.ఎల్) స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ దివాకర్ మాట్లాడుతూ అక్రమ మద్యం అమ్ముతున్న ప్రతి ఒక్కరిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతుంటే వాటిని మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి సోమవారం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఊళ్ళగల్లు లో లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కోటి సోమవారం పండుగ పర్వదినని భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రావణ నక్షత్రం సందర్భంగా భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. స్వామి వారికి అర్చన, అభిషేకంలు నిర్వహించారు. కోటి సోమవారం గురుంచి భక్తులు కు అర్చక స్వాములు నరసింహ మూర్తి తెలియ చేశారు. స్వామి వారికి భక్తులు దీపారాధనలు చేశారు.





# రెండో జాబితాలో ముగ్గురు అదృష్టవంతులు

- ఎన్డీయే నామినేటెడ్ పదవుల జాబితాలో జిల్లాలో ముగ్గురికి చోటు
- రెండు టిడిపికి, ఒకటి జనసేనకి పదవులు కేటాయింపు
- ఏపి అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్‌గా మారెడ్డి శ్రీనివాసరెడ్డి
- ఏపి కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా తేజస్విని
- ఏపి మాలవెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జనసేన విజయ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ప్రభుత్వం శనివారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల రెండో జాబితాలోనూ జిల్లాకు ప్రాధాన్యత కల్పించింది. ముగ్గురు జిల్లావాసులకు చోటు లభించింది. రెండు టిడిపికి గాను ఒకటి జనసేనకి పదవులను కేటాయించింది. దర్శి నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డికి ఏపి అగ్రికల్చర్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. ఒంగోలు చెందిన తేజస్వినికి ఏపి కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా, పర్చూరు నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు విజయ్ కుమార్‌కు ఏపి మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జనసేన విజయ్ కుమార్‌ను కూటమి ప్రభుత్వం నియమిస్తూ జాబితాను విడుదల చేసింది. మొదటి జాబితాలోనూ జిల్లావాసులకు ముగ్గురికి ప్రాధాన్యత కల్పించగా, రెండో జాబితాలో కూడా అదే విధంగా ముగ్గురికి నామినేటెడ్ పదవులు కేటాయించి కూటమి ప్రభుత్వం అందరి నుండి మన్ననలు అందుకుంది. నూతనంగా పదవులు పొందిన ముగ్గురికి పార్టీ శ్రేణులు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

**మారెడ్డికి అభినందనలు వెల్లువ...పురిమెట్లలో సంబరాలు**

ముండ్లమూరు మండలంలోని పురిమెట్ల గ్రామంలో రామిరెడ్డి, రాఘవమ్మ దంపతులకు జన్మించారు. దర్శి ప్రాంతంలో రైతులు, రైతులు కూలీల తరుపున పలు ఉద్యమాలులో పాల్గొన్నారు. విద్యార్థి దశ నుంచే వామ పక్ష బావ జాలంతో వామ పక్ష పార్టీలో చేరారు. అద్దంకి డివిజన్‌లో జరిగిన పలు ఉద్యమం లో పాల్గొన్నారు. రైతులు, రైతు కూలీల కోసం నిరంతరం పోరాడారు శ్రీనివాస రెడ్డి. సి.పియం ఉమ్మడి ప్రకాశం రైతు అధ్యక్షులుగా ఎస్.ఎఫ్.ఐ, డీ.వై.ఎఫ్.ఐలో దీర్ఘ కాలం పని చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ముండ్లమూరు మండల జడ్.పి.టి.సిగా ఆయన భార్య రమ దేవిని గెలిపించుకున్నారు. 2019లో కాంగ్రెస్ వీడి యంపి మాగుంటతో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎం.పి మాగుంట, మాజీ శిద్దా రాఘవ రావు గెలుపునకు కృషి చేశారు. 2020లో రాష్ట్ర రైతు సంఘము అధ్యక్షులుగా ఆయనను చంద్రబాబునాయుడు నియమించారు. అప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పక్షాన పోరాటాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రైతులు, రైతు కూలీల తరుపున పోరాటాలు చెశారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మారెడ్డి శ్రీనివాస రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయనకు దర్శి నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. మారెడ్డి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి రావటం పట్ల ఆయన స్వగ్రామం పురిమెట్లలో సంబరాలు నిర్వహించారు. బాణా సంచా కాలుస్తూ, గులాలును యువత చల్లుకున్నారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు మారెడ్డి ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు.

## సమ సమాజ స్థాపన కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో ఫాసిజం పెరుగుతున్న వేళ చీలికలకు గురై ఉన్న విప్లవోద్యమం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్లో జరిగిన సభలో ఆయన ముఖ్య వక్త పాల్గొని ప్రసంగించారు. దేశంలో కొనసాగు తున్న అసమాన వ్యవస్థ స్థానంలో సమ సమాజ స్థాపన చేయాలని వంద లాదిమంది విప్లవ వీరులు నేల కొరిగారని వారి ఆశయాలు సాధించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సభకు సీపీఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి.ఎస్.సాగర్ అధ్యక్షత వహించారు. పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి. పద్మ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న, పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. సభలో అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## మెడికల్ క్యాంపు విజయవంతం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో శనివారం మద్దిపాడు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను ప్రజలు వినియోగించు కున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడానికి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణ యించిన నేపథ్యంలో శనివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు నిర్వహించిన మెడికల్ క్యాంపులో పలువురు వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారికి కిమ్స్ హాస్పిటల్ జనరల్ డాక్టర్ రామాంజనేయులు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి ఈ.సీ.జీ.లు తీయించారు.బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ మెడికల్ క్యాంపులో 112 మంది రోగులు పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నట్లు మద్దిపాడు పీహెచ్సీ సూపర్వైజర్ బాల కోటయ్య తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట వరప్రసాద్, ఏఎన్ఎం శైలజ, ఎంఎల్‌హెచ్ పి.సుభాషిణి, దరియా, సురేష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కీచక టీచర్‌ను అరెస్ట్ చేయాలని వైకాపా ఆందోళన



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ కారుమంచి జెడ్పీ హైస్కూల్ ఎన్విరాన్మెంట్ టీచర్‌ను అరెస్టు చేయాలని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ డిమాండ్ చేశారు. శనివారం రిమ్స్‌లో ఉన్న విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు, దళిత నేత నీలం నాగేంద్రంను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావును ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నేరాలు జరుగుతూనే ఉంటాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచార ఘటనలపై కేసులు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ దళిత విద్యార్థిని పరామర్శించాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు తదితరులు ఉన్నారు.

**దోషులను వెంటనే శిక్షించాలి: షేక్ సైదా**



ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న పదేళ్ల పేద వ్యవసాయ కూలి బిడ్డ దళిత బాలికపై గత మూడు రోజుల క్రితం మధ్యాహ్న భోజన సమయంలో క్లాస్ రూంలోనే అత్యాచారం చేసిన ఉపాధ్యాయుడ్ని వెంటనే అరెస్టు చేసి, విధుల నుంచి శాశ్వతంగా తప్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలకు వచ్చిన బాలిక తల్లిదండ్రులు, బంధువులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలక అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మనం ప్రసన్న రాజు, మాజీ అధికార ప్రతినిధి బొద్దు సతీష్, సీనియర్ నాయకులు పయనం మధు, సతీష్, ప్రసాద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఇమ్మడి కాశీనాథ్ ఆశీస్సులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బి కన్వెన్షన్ నందు రాయిశెట్టి శ్రీనివాసరావు కుమార్తె తేజస్విని వివాహ మహోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు రావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, విజయరావు నరసింహ రావు, హుస్సేన్ ఖాన్, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, వీరయ్య, ఉమ్మడి రవీంద్ర, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, అనిల్ సింగ్, షఫీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు భారతీయ జనతా పార్టీ మండల కార్యకర్తల సమావేశం

మార్టూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ మార్టూరు మండల కార్యకర్తల సమావేశం ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నటరాజ్ సెల్ షాపు నందు నిర్వహిస్తున్నట్లు నలమాల తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండారు పల్లి హేమంత్, వి.జగన్నాథ శాస్త్రి, పర్చూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మండవ రామకృష్ణ పాల్గొననున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని నేతలకు తిరుపతిరావు పిలుపు నిచ్చారు.

## తిరుపతిరావుకు ఘన సన్మానం



మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు మాల మహానాడు జరిగింది. ఈ సందర్భంగా మాల మహసభ ప్రతినిధులు చేతులు మీదుగా నలమాల తిరుపతిరావు అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు సప్పిడి వెంగళరావు అంబటి కొండలరావు, వినికె పల్నాడు జిల్లా నాయకులు వంజ ముత్తయ్య, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా జనసేన పార్టీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారంపార్టీ సమావేశం నిర్వహించినట్లు మండలపార్టీ ఉపాధ్యక్షులు ఆరేం వెంకటేశ్వర్లు తెలిపారు.

సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోయే రోజుల్లో పార్టీ బలోపే తానికి, స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా పార్టీ నిర్ణ యాలను చర్చించేందుకు జనసేన పార్టీ నాయకుల సమావేశం నిర్వహిస్తూ, బడుగు బలహీన వర్గాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, పార్టీ రాబోయే కాలంలో పార్టీ విధివిధానాలపై చర్చించను న్నట్లు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆరేం వెంకటేశులు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

మద్దిపాడు,మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్ తప్పి యువకునికి గాయాల య్యాయి. ఈ సంఘటన శనివారం గుండ్లపల్లి ఫ్లైఓవర్ మీద జరిగింది. స్థానికులు సమాచారం మేరకు వివరాల్లోనికి వెళ్తె ఒంగోలు నుంచి ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేట వెళ్తుండగా ఒక్కసారిగా కుక్క అడ్డం రావడంతో మోటార్ సైకిల్ అదుపుతప్పి గాయాలయ్యాయి. ఈ సంఘటనలో ఒంగోలు ఇస్లాం పేటకు చెందిన ఖాదర్ బాషాకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రుని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

**– తహసీల్దార్ సృజన్‌కుమార్ –**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆధార్ అను సంధానం చేసుకోవాలని తహసీల్దార్ సృజన కుమార్ తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేవైసీ చేయించుకుంటే దీపం 2 పథకానికి అనర్హులవుతారని ప్రచారం చేయటం ఒట్టి నిరాధార అపోహ మాత్రమేనన్నారు. దీపం 1 ఉజ్వల సి.ఎస్.ఆర్ క్యాటగిరి వారు అర్హులని తెలిపారు. వారి అర్హత మేరకు ఉచిత సిలిండర్ పొందవచ్చు అని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్ దగ్గర కూడా ఈ కేవైసీ చేయించుకునే సదుపాయం ఉన్నదని తెలిపారు.

# ఘనంగా మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మండల అభివృద్ధికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వారి పుట్టిన రోజును ప్రతి గ్రామంలో పండుగల అభిమా నులు జరుపుకోవడమే అందుకు నిదర్శనమని వారు కొనియాడారు. కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టారు.

## ఆవుల మంద పంచాయతీ పరిధిలోని వృద్ధాశ్రమంలో .....



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆవులమంద పంచాయతీ పరిధిలో ఉన్న రామాంజనేయ కాలనీలో ఉన్న శ్రీ భవాని వృద్ధుల ఆనంద నిలయం ఆశ్రమ నందు ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలను పడమర వీరయపాలెం గ్రామ టిడిపి నాయకులు రాయపాటి శ్రీను అలియాస్ మిల్లు శ్రీను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు వివిధ రకాలైన పండ్లు, ఆశ్రమ నిర్మాణానికి వారానికి సరిపడా సరుకులు, ఆశ్రమంలో ఉన్న మూగజీవాలకి నెలకు సరిపడా దాన ఏర్పాటు చేసి తన ఉదారతను చాటుకున్నారు. అనంతరం గొట్టిపాటి రవి అన్న జన్మదిన వేడుకలను వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రాయపాటి మిల్లు శ్రీను మాట్లాడుతూ మాస్ మహారాజు అయినటువంటి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గొట్టిపాటి రవికుమార్ గొప్ప రాజకీయ నాయకుడని ప్రజలకు సేవ చేసే నాయకుడని అందుకే రాజకీయ ప్రస్తావంలో ఓటమి చవిచూడకుండా ప్రజలు ప్రతి ఎన్నికల్లో విజయం అందిస్తు తమ హృదయంలో ప్రత్యేక స్థానాన్ని ఇచ్చారని, సాక్షాత్తు టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవన్నను ప్రస్తావిస్తూ గొప్ప ప్రజా నాయకుడని ప్రశంసల వర్షం కురిపించిన విషయం అందరికి తెలిసిందేనని అలాంటి మాస్ మహారాజు గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ జెబి రామారావు, వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి, కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని లంకోజనపల్లి రోడ్‌లోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధ్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రముఖ టిడిపి నాయకులు, నరసరావుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు, మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్, కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని కేక్ కట్ చేశారు. కడియాల రమేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య, దొనకొండ, కురిచేడు దర్శి, ముం డ్లమూరు, తాళ్లూరు మండలాల లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా టీడీపీ కార్యాలయంలో .....





దర్శి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయం (కడియాల హాస్పిటల్ ప్రక్కన) నందు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధ్యుత్ శాఖా మంత్రి, గొట్టిపాటి రవికుమార్, ప్రముఖ టిడిపి నాయకులు, నరసరావుపేట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధులుగా టిడిపి రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లిత్ సాగర్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. నరసరావుపేట దర్శి నియోజ కవర్గంలోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేట్ పోస్టుల భర్తీలో ప్రకాశంకు అగ్ర తాంబూలం



దర్శి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం రావడానికి అహర్నిశలు కృషి చేసిన అనేకమంది ముఖ్య నాయకులను గుర్తించి కార్పొరేషన్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవ్వడం జరిగిందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.మొదటి జాబితాలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ కి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చి బీసీ యాదవ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అన్నారు.అదేవిధంగా బిజెపికి చెందిన సీనియర్ నాయకులు లంక దినకర్ కి 20 సూత్రాల కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారు. ఇక నేడు రెండవ జాబితాలో కూడా ప్రకాశంకు పెద్దపీట వేశారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం పూరిమెట్ల గ్రామానికి చెందిన తెలుగు రైతు నాయకుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పార్టీ విజయంలో ఆయన కృషిని గుర్తించిన కూటమి ప్రభుత్వం ఏపీ ఆగ్రో మిషన్ చైర్మన్గా నియమించడం దర్శి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. దర్శి ప్రాంతంపై సంపూర్ణ అవగాహన ఉన్న శ్రీనివాసరెడ్డి అభినందనీయమన్నారు. అదేవిధంగా పార్టీ అధికార ప్రతినిధిగా ప్రజా సమస్యలపై గొంతు చాటిన మార్కాపురం కు చెందిన సీనియర్ నాయకులు జీవి రెడ్డికి ఫైబర్ నెట్ చైర్మన్ ఇవ్వడం గర్వంగా ఉం దన్నారు. ఇక యువతలో ఉత్తేజా న్ని నింపి సాఫ్ట్వేర్ ఉద్యోగుల్లో తెలుగుదేశం పట్ల సానుకూలత కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఒంగోలుకు చెందిన పోడ పాటి తేజస్వినికి స్టేట్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం ఒక యువ మహిళను ప్రోత్సహి ంచడం గా చెప్పవచ్చు అన్నారు.ఇలా మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు మన కూటమి ప్రభు త్వంలో కుల సమీకరణలు రాజకీయ సమతుల్య తలు అధికారం రావడానికి వారు పడ్డ కష్టాన్ని గుర్తించి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా నేడు రెండవ జాబితా కార్పొరేషన్ పదవుల విడుదల అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వంలో చేర్చుకునేందుకు ఈ పదవులు ఎంతగానో దోహదపడు తున్నాయని గొట్టిపాటి లక్ష్మి వివ రించారు. ప్రకాశం జిల్లాలో కార్పొరే షన్ చైర్మన్ పదవు లు పొందిన మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీవీకే రెడ్డి , పోడ పాటి తేజస్వినితో పాటు రాష్ట్రంలో అనేకమంది సీని యర్లకు గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వివాహా వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత యాడిక తిరుపతిరెడ్డి కుమారుడు యాడిక మహేంద్ర రెడ్డి వివాహ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొని పెళ్లి కుమారుడికి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి పార్లమెంటు కార్యవర్గ సభ్యులు వల్లభనేని సుబ్బయ్య, శాగం కొండారెడ్డి, బీసీ సెల్ నాయకులు పిన్నిక రమేష్ బాబు, సీనియర్ నాయకులు సమర, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, సానే సురేష్, తోట కృష్ణ, యాతం శ్రీనివాసరెడ్డి, గూడ పుల్లా రెడ్డి, షేక్ అన్వర్, గోవింద రెడ్డి, మారాబత్తుల సుజాత తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# మత్తు మందు ఇచ్చి 13 సవర్ల బంగారం చోరీ



చీరాల, మేజర్‌న్యూస్: చెన్నై నుండి విజయవాడ వెళ్తున్న పినాకిని ఎక్స్ప్రెస్‌లో శుక్రవారం చోరీ జరిగింది. అనురాధ అనే మహిళకు మత్తుమందు ఇచ్చి బంగారు ఆభరణాలు, నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపరించుకుపోయారు. చెన్నై నుండి బాపట్ల జిల్లా చీరాలకు వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రక్కన ప్రయాణిస్తున్న దొంగలు ఆమెను మంచి చేసుకొని ఆమె దగ్గర వాటర్ బాటిల్ తీసుకొని తాగి, వాళ్ళ దగ్గర ఉన్న జ్యూస్‌లో కలిపి మత్తుమందు ఇచ్చినట్లుగా ప్రయాణికులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న మహిళను తోటి ప్రయాణికులు చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. చెన్నై నుండి పర్చూరులోని అమ్మ వాళ్ల ఇంటికి వెళ్లేందుకు చీరాలకు వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాయబ్ రసూల్‌ను పరామర్శించిన టీడీపీ నాయకులు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పదవ వార్డు పాతూరుకు చెందిన నాయబ్ రసూల్ ప్రమాదంలో గాయపడి చికిత్స నిమిత్తం ఇంటికి చేరుకున్నారు. నాయబ్ రసూల్ ప్రమాద విషయాన్ని తెలుసుకున్న టిడిపి శ్రేణులు కనిగిరి టౌన్ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసుల రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, షేక్ అబ్దుల్ 10వ వార్డు టిడిపి నాయకులు పాతూరు నాగ యాదవ్, జర్నలిస్ట్ బుజ్జి, చింతం బాలకృష్ణ, చింతం కిరణ్, సిహె చ్ మల్లికా ర్జున్ తదితరులు పరామర్శించారు. ప్రమాదంలో గాయ పడి ఉపాధి కోల్పోయినందుకు బాధను వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అండగా ఉం టుందని వారు తెలిపారు. వృత్తి నాయబ్ రసూల్ త్వరగా కోలుకోవాలని అధైర్య పడవద్దు అని పార్టీ అండగా ఉంటుందన్నారు.

## టీటీడీ చైర్మన్‌తో చీరాల ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: ని యోజకవర్గ స్థానిక శాస న సభ్యులు మద్దులూరి మాల కొండయ్య శనివారం తిరుమల తిరు పతి శ్రీ వెంకటేశ్వ రస్వా మి వారిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. అనంతరం తిరు మల తిరు పతి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ బిఆర్ నాయు డును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా అధికారులతో ఎంపీ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కలెక్టర్ కార్యాలయం నందు గల ఎంపీ ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెం టర్ నందు బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కలసి జిల్లా అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే ఎంపీ ల్యాడ్స్ తో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## సొసైటీ చైర్మన్‌గా సజ్జా హేమలత

చీరాల, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శనివారం రెండో విడత నామినేటెడ్ పద వుల జాబితాను విడుదల చేశా రు. ఈ జాబితాలో చీరాల టిడిపి సీనియర్ నాయకురాలకు చైర్మ న్ పదవి దక్కింది. 2024 ఎన్ని కల్లో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత టిడిపి టికెట్ ఆశించి నిరాశ చెంది నప్పటికీ ఆమె టిడిపి పార్టీ అభ్యర్థి మద్దులూరి మాలకొం డయ్య విజయానికి చేనేతల తరపు నుంచి మంచి కృషి చేసింది. ఈ రెండో జాబితాలో టిడిపి సీనియర్ నాయకురాలు



సజ్జా హ్యామలత ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్స్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా నియమితులయ్యారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



### రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

### ఈతముక్కల వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఆసుపత్రికి, రోగులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శనివారం ఆమె కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి నెల కాన్పుల కోసం ఎంతమంది ఆసుపత్రికి వస్తున్నారు, ఎన్నో కాన్పు కోసం వస్తున్నారు, గర్భిణి అని నిర్ధారణ అయినప్పటి నుంచి వారికి అందిస్తున్న మందులు, వారి ఆరోగ్య పర్యవేక్షణ తదితర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్, కాన్పుల గది, ఆఫీసును పరిశీలించి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసిన సిబ్బంది అందరూ వాస్తవంగా విధులలో ఉన్నారో లేరో కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా ఉద్యోగుల విధులకు సంబంధించిన విధివిధానాలు, వారు నిర్వహిస్తున్న రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. ఓ.పీ.ల నమోదు రిజిస్టర్లు, ఎనీమియా రిజిస్టర్లు, ల్యాబ్ రిజిస్టర్ల నిర్వహణలో నిర్దిష్ట విధానం లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల రిజిస్టర్ల నిర్వహణలో ఏకరూపత (యూనిఫామ్) ఉండేలా చూడాలని డీఎంహెచ్వో సురేష్ కుమార్‌ను ఆదేశించారు. ప్రసవ అంచనా తేదీ (ఈ.డి.డి), ఆశాల సమావేశం, కుటుంబ ప్రణాళిక రిజిస్టర్లను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ విషయాలలో అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు ఆమె స్పష్టం చేశారు. గర్భిణులకు స్వయంగా వైద్యాధికారులే బిపి చెక్ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఆసుపత్రిలో అందించే సేవలను డిస్ప్లే చేసేలా బోర్డు పెట్టాలని వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డి.సి.హెచ్.ఎస్ సూరిబాబు, తహసిల్దార్ మధుసూదన్ రావు, వైద్యాధికారులు శివపార్వతి, నవ్యారెడ్డి ఉన్నారు.

# జీజీహెచ్ సూపరిండెంట్‌గా డా. జమున బాధ్యతలు స్వీకరణ



### అభినందనలు తెలిపిన వైద్య బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ టి.జమున బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలరావు, జిజిహెచ్ డెప్యూటీ సూపరింటెండెంట్ డా. నామినేని కిరణ్‌లు ఆమెను కలిసి శుభాకంక్షలు తెలియచేశారు. ఇప్పటి వరకు డా. దుర్గా దేవి ఇంఛార్జి ఎస్‌పిడిటిగా పనిచేస్తున్నారు. ఆమె స్థానంలో డిఆర్ టి. జమున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు విభాగాల హెచ్‌వోడిలు, సిబ్బంది, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది ఎస్‌పిడిటిని కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మెరుగైన వైద్య సేవలు వేగంగా ప్రజలకి అందేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు. సమయ పాలన, వేగవంతమైన వైద్య సేవలే తన లక్ష్యమని తెలిపారు.



# అద్దంకిలో మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు

### హాజరైన మంత్రి సోదరుని కుమారుడు కమల్ కిషోర్( బాబీ)

అద్దంకి మేజర్ న్యూస్: పట్టణంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి. ఉదయం పురపాలక కార్యాలయం వద్ద, రాత్రికి సూర్య ఫ్యామిలీ గార్డెన్ అండ్ రెస్టారెంట్ ఆవరణలో తెదేపా నాయకులు కరి పరమేష్, చాగంటి రాజేంద్ర,చిన్ని హనుమా, బైరపునేని ఉమామహేశ్వరరావు (పండు), దత్తు నేతృత్వం వహించారు.ఈ వేడుకలకు మంత్రి సోదరుని కుమారుడు కమల్ కిషోర్ (బాబీ) హాజరయ్యారు. 53వ పుట్టినరోజు సందర్భంగా 53 కేజీల భారీ కేకును కోసి అందరికీ పంచారు. అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన అజెండా గా గొట్టిపాటి కుటుంబం పని చేస్తుందని కమల్ కిషోర్ అన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆదరణ అభిమానాలు మర్చిపోలేనివని అన్నారు. రాష్ట్ర మంత్రిగా పని చేస్తున్నప్పటికీ నియోజక వర్గ సమగ్ర అభివృద్ధి పైనే తమ దృష్టి వుంటుందన్నారు. కార్యక్రమంలో సందిరెడ్డి రమేష్, దామా సురేంద్ర, కోనేటి అనిల్, న్యాయవాదులు సుభాష్‌బాబు, వీరనారాయణ, రామకోటయ్య, కొల్లి సురేంద్ర, డాక్టర్ ఫణీంద్రబాబు ఉన్నారు.



## వైభవంగా కోటి సోమవారం

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో కోటి సోమవారం పండగ పర్వదినని భక్తులు ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ సమేత కాశీ అన్నపూర్ణేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. కోటి సోమవారం సందర్భంగా అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ కాళహస్తిశ్వర అలంకరణలో భక్తులు కు దర్శన మిచ్చారు. అమ్మవారికి సన్నపురెడ్డి బాల కొండా రెడ్డి, శ్రీదేవి దంపతులు అలంకరణకు అవసరం అయ్యే వస్తువులను అందచేశారు. అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

# వైద్యశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళం అందజేసిన మువ్వా రంగ సాయి బ్రదర్స్

### - అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర -



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేసి పేదలకు సాయపడాలన్న ధ్యేయంతో కృషి చేస్తున్న కనిగిరిఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిఅభినందనీయుడని టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగసాయియాదవ్ అన్నారు. హనుమంతుని పాడు మండలం, ఉమ్మనపల్లి గ్రామపంచాయతీ, కొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగసాయి యాదవ్ నందనవనం మాజీ ఎంపీటీసీ పెన్నా గురవయ్యలు కలిసి ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కొరకు 50వేల రూపాయలు నగదును శనివారం కనిగిరిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి కోసం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వచ్చి సహాయం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి వైద్యశాల అభివృద్ధికి సహకారాలు అందించి మౌలికవసతుల అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గాయం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## తూము వారి నిశ్చితార్థ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు తూము రవికుమార్ వరలక్ష్మి దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొని కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తూము హనుమంతరావు. శ్రీనివాస్‌రావు. లక్ష్మి నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు జన సేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు



పంగులూరు, మేజర్‌న్యూస్: డైనమిక్ యూత్ లీడర్, అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఓటమిఎరుగని ధీరుడు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముప్ప వరం గ్రామంలోని బిసి, ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర బాలిక హాస్టల్ నందు అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు మండల నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి రవికుమార్ పుట్టినరోజు కేకును మండల నాయకులు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. హాస్టల్లోనే బాలబాలికలందరికి కేకులు, పండ్లు, పలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఓటమి ఎరుగని ధీరుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నిజమైన నాయకుడు రవి కుమార్ అని అన్నారు. మంత్రి గొట్టిపాటి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. పలు దేవాలయాలలో గొట్టిపాటి జన్మదిన సందర్భంగా పూజలు నిర్వహించారు. పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రావురి రమేష్, డైరీ మాజీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, నాయకులు, కరి వెంకట సుబ్బారావు, కుక్కపల్లి ఏడు కొండలు, చింతల సహదేవుడు, అద్దంకి నియోజక వర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, పూనాటి రామాంజ నేయులు, అల్లం నేని బ్రహ్మానందం, పచ్చ శీను దూళిపాళ్ల శ్రీనివాసరావు, గుదిబండ చిన్నా ఆదిరెడ్డి, ఉన్నం రవి, తలపనేని రాంబాబు మక్కిన శ్రీను, గడ్డం నాగేశ్వరరావు, రావెల సింగరకొండ, ఇంటూరి పూర్ణయ్య, తిరుమల శెట్టి వీరాంజనేయులు, దాసరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నడిపితే ఉపేక్షించేది లేదు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకించి గ్రామాల్లో ఎక్కడైనా బెల్ట్ షాపులు నడిపితే ఉపేక్షించేది లేదని వేమూరు ఎక్సైజ్ సర్కిల్ సిఐ రవి తెలియజేశారు.శనివారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు వేమూరు మండలంలో జంపని,చంపాడు, చుండూరు మండలంలో వేటపాలెం, కొల్లూరు మండలంలో జువ్వలపాలెం మరికొన్ని చోట్ల బెల్ట్ షాప్ పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయించే లైసెన్స్ షాపులపై కూడా తగు చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు.లైసెన్స్ షాప్ దారులు బెల్ట్ షాపులకు మద్యం విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కేసు నమోదు అయితే రూ.5 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## టీడీపీ సభ్యత్వం కార్యక్రమం ముమ్మరం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు శనివారంవెలిగండ్లలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు అనంతరం దొడ్డ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం సభ్యత్వ కార్యక్రమం ముమ్మరం చేయాలని ప్రతి గ్రామం నుంచి కనీసం 300 నుంచి 400 వరకు సభ్యత్వ నమోదు కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి గోకులం సర్పంచ్ సుబ్బరత్నమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు సాల్మన్ రాజు వెంకటేశ్వర్లు గోనా ప్రతాప్ అద్దంకి నారాయణ చెంచు రెడ్డి పాల్గొన్నారు

## మొక్కలు నాటుతున్న విద్యార్థులు



హనుమంతునిపాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని హాజీపురం ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న కొత్త పార్కు వద్ద కార్తీక వన మహోత్సవంలో భాగంగా బోధిధర్మ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థ వారు పిల్లలందరి చేత మొక్కలను నాటించారు. దీనిలో భాగంగా పిల్లలకి వనాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒక నాటి కను ప్రదర్శిస్తూ పిల్లలకు అవగాహన కలు గజేశారు పిల్లలు ఎంతో ఉత్సాహంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను తక్షణమే వెనక్కి తీసుకోవాలి




చీరాల, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం చీరాల అంబేద్కర్ భవన్‌లో మాల మహానాడు మాల మహాసభ రౌండ్ టేబుల్ ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురంలో 15వ తేదీన జరుగు భారీ బహిరంగ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దళిత సంఘ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# విగ్రహాల పునర్నిర్మాణంపై రాజకీయం తగదు: కోన




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్ఫూర్తి ప్రదాతల విగ్రహాల పునః నిర్మాణం పై రాజకీయం చేయడం తగదన్నారు బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి. బాపట్ల పట్టణం రథ బజార్ యాక్సిస్ బ్యాంక్ వైయస్సార్ సిపి కర్యాలయం నందు కోన రఘుపతి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోనా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బాపట్ల అభివృద్ధి కొరకు రోడ్డు విస్తరణలో భాగంగా రహదారి మధ్యస్థం పై ఉన్న విగ్రహాలను మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో అఖిలపక్ష సమావేశంలో అందరి ఏకాభిప్రాయంపై బాపట్ల పట్టణ ప్రాంతం నందు రహదారి మధ్యస్థం పై ఉన్న విగ్రహాలను తొలగించి రోడ్లు పునః నిర్మాణం జరిగిన అనంతరం స్థాపిస్తామని అప్పుడే ఆమోదం తెలిపాము. ఇప్పుడు కొత్తగా పర్మిషన్ లంటూ చెబుతున్నారు విషయ పరిజ్ఞానం లేని వారు మాట్లాడే మాటలు వీటికి ఎటువంటి పర్మిషన్ అవసరం లేదని తెలిపారు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి. ప్రభుత్వ వద్ద డబ్బు లేని కారణంగా మున్సిపల్ కమిషనర్‌తో మూడు పర్యాయాలు అనుమతికై అర్జీ ఇవ్వటం జరిగిందని కమిషనర్ ఒప్పంద ప్రకారమే విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని దీనిని రాజకీయం చేయటం తగదు అన్నారు. విగ్రహ ఏర్పాటు సమయంలో తెదేపా నాయకుల మంటూ చెప్పుకుంటూ అత్యుత్సాహం చూపించి జిల్లా వికలాంగుల అధ్యక్షుడు పై దాడి చేశారని ఇలాంటి చర్యలు మానుకోవాలని కోరారు. అందరి విగ్రహాలు పునః నిర్మాణం చేయాలని రాజకీయాలు అతీతంగా అందరూ ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ పట్టణ మండల కన్వీనర్లు కాగిత సుధీర్ బాబు, కోకీ రాఘవరెడ్డి, యల్లవుల ఏడుకొండలు,నారపరెడ్డి, వడ్డిమొక్కల డేవిడ్, జోగి రాజా, తన్నీరు అంకమ్మరావు పాల్గొన్నారు.

# వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదు చేయవద్దు: మేరుగు



బాపట్ల, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు, దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్న నేపథ్యంలో వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోషల్ మీడియాలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారి కుటుంబాన్ని అత్యంత హేయంగా చిత్రీకరిస్తూ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా చేస్తున్న అరాచకాలు, వారి అకౌంట్ వివరాలు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కు రాతపూర్వకంగా ఫిర్యాదు అందించారు వైయస్సార్సీపి బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేరుగు నాగార్జున. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించే విధంగా సోషల్ మీడియా కార్యకర్తలపై ఎటువంటి కేసులు నమోదు చేయొద్దని వారిని భయపెట్టి ఇబ్బందుల కు గురి చేయొద్దని కోరామన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన ప్రజలు చూస్తున్నారని గతంలో మేము అధికారంలో ఉన్న సమయంలో ఇలాంటి పనులకు పూనుకోలేదని విలువలతో కూడిన రాజకీయాలే చేశామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను సాధ్యమైనంత వరకు రూపుమాపాలని రాబోయే రోజుల్లో ప్రభుత్వం ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సిన సందర్భాలు వస్తాయని కావున పోలీసు వారు సోషల్ మీడియా కార్యకర్తలపై ఎటువంటి కేసులు నమోదు చేయవద్దని విజ్ఞప్తి చేశామని తెలిపారు. బాపట్ల మాజీ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి, అద్దంకి అసెంబ్లీ ఇన్చార్జి హనుమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాతాళ నాగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎకెవికె విద్యార్థులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని చారిత్రక పాతాళ నాగేశ్వర స్వామిని ఒంగోలు పట్టణానికి చెందిన ఏకెవికె కళా శాల విద్యార్థులు దర్శించుకున్నారు. విహారయాత్రలో భాగం గా శనివారం ఉదయం గిద్దలూరు చేరుకుని దేవాలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈసందర్భంగా దే వాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ దుర్భాక అనిల్ శాస్త్రి విద్యార్థులకు దేవాలయం పౌరాణిక, చారిత్రక విశేషాలను, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి చిక్కుడు శ్రీనివాసులు, సమరసతా సేవా ఫౌం డేషన్ జిల్లా కన్వీనర్ ఎస్.వి.కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ వెంక టరెడ్డి, కళాశాల సిబ్బంది రవీంద్రారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ఏర్పాటు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని శ్రీశైలం వెళ్లే రహదారిలో నీలంపాటి అమ్మవారి గుడి ఎదురుగా మాండ్ల రంగయ్య స్వామి (బ్రహ్మం స్వామి) ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గత సంవత్సరంలో ప్రతిష్టించి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్తీక మాసం పురస్కరించుకొని నేడు శ్రీశైలం వెళ్లే యాత్రికులకు, స్థానిక భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రంగయ్య స్వామి మాట్లాడుతూ ప్రతి శనివారం నేటి నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. భక్తులు ప్రతి శనివారం రోజు నిర్వహించే అన్నదానం కార్యక్రమానికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాములు స్వామి, పుల్లారావు, కాలువ వెంకటేశ్వర్లు, శ్రీశైలం వెళ్లే అయ్యప్ప మాల ధరించిన యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ క్రియా శీలక సభ్యత్వ నమోదు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ ఆఫీస్‌లో పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మరో ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా నంద్యాల పట్టణ జనరల్ సెక్రటరీ చల్లా మధు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఓబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు చంద్ర మోహన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రతి భారతీయ జనతా పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు.

## టీడీపీ కార్యకర్త మృతికి రెండు లక్షల ఆర్థిక సాయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మొగళ్ళూరు టీడీపీ కార్యకర్త గంగవరపు.అనురాగ్ కుటుంబ సభ్యులకు టీడీపీ పార్టీ ఆఫీసు నుంచి వచ్చిన 2 లక్షల రూపాయల చెక్కును అందజేసిన మండల పార్టీ నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి ముత్తిరెడ్డి వెంకటరెడ్డి గోన ప్రతాప్ మరియు మొగళ్ళూరు టీడీపీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి: సీఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లమూరు గ్రామంలోని ప్రజలందరు ఐక్యమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని దర్శి సిఐ వై.రామారావు గ్రామస్తులను కోరారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో శనివారం ఎస్ఐ వై.నాగరాజు కలసి సిఐ పర్యటించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. తగదాలు, గొడవలకు పోతే కేసులు నమోదు అవుతాయాని దీనితో తమ బిడ్డలు భవిష్యత్‌తో పాటు కుటుం బం నాశనం అవుతుందని అన్నారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.

## మృతున్ని పరామర్శించిన జిల్లా సీఐటీయు నాయకులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోనిమోటిపల్లి గ్రామనివాసి గుంటక పిచ్చిరెడ్డి వయసు58సంవత్సరాలు శుక్రవారం రాత్రి 10 గంటలకు అగస్మాత్తుగామరణించారు. శనివారం ఉదయం వారి స్వగ్రామానికి జిల్లా సిఐటియునాయకులు రాయల మాలకొండయ్య పెల్లి సంతాపం జిల్లా సీఐటీయు తరపున మరియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తరపున తెలియపరిచారు. వారి భార్య ముక్కు మహాలక్ష్మమ్మ జిల్లా అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ నెంబరుగా మరియు వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శిగా మోటుపల్లి అంగనవాడి టీచర్‌గా తాత్కాలిక సూపర్వైజర్‌గా పనిచేస్తున్నారు. వారి కుటుంబానికి పిచ్చిరెడ్డి మరణం తీరనిలోటు అని వారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెపోయిన రమణయ్య, కారంపూడి వెంకటేశ్వర్లు వారి కుటుంబసభ్యులు ముక్కు రమణారెడ్డి పాల్గొన్నారు.

# టి.ఆర్.ఆర్‌లో ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం




కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కందుకూరులోని నేషనల్ సర్వీస్ స్కీమ్, రాజకీయ శాస్త్ర విభాగం మహిళా సాధికారత విభాగాలు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సంయుక్త ఆధ్వర్యంలోఉచిత న్యాయ సహాయం అనే అంశంపై జాతీయ న్యాయ సేవల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా, కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ ఏ.శోభారాణి ముఖ్యఅతిథిగా, కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చెనికల రమేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జి.కోటేశ్వరరావు, కందుకూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి పి.సంపత్ కుమార్ అతిథులుగా హాజరయ్యారు. సీనియర్ సివిల్ జడ్జి ఏ.శోభారాణి ఉచిత చట్ట సహాయం యొక్క భావన, పౌరులకు అందుబాటులో ఉన్న వివిధ చట్టపరమైన సేవల గురించి వివరించారు. ఆమె న్యాయ సేవా అధికారుల పనితీరు మరియు పౌరులు ఉచిత న్యాయ సహాయం కోరగల వివిధ మార్గాలను వివరించారు. లోక్ అదాలత్, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ మరియు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా పౌరులు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో చెనికల రమేశ్, జి.కోటేశ్వరరావు, పి.సంపత్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, తెలుగు అధ్యాపకులు మరియు మహిళా సాధికార విభాగం కోఆర్డినేటం షేక్ షానాజ్ బేగం, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం కల్పించాలి

**పట్టణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్**



గిద్దలూరు మేజర్ న్యూస్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తవుతున్న నేటికీ సామాజిక సేవయే వృత్తిగా నిర్వహిస్తున్న రజక వృత్తిదారుల పై ప్రతినిత్యము రాష్ట్రములో ఏదో ఒక జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో దౌర్జన్య దాడులు, అత్యాచార హత్యలు, అక్రమ కేసులు, భూ సమస్యలకు గురవుతున్నారని ప్రకాశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి రాయల మాలకొండయ్య అన్నారు. శనివారం గిద్దలూరు ప్రజా సంఘాల కార్యాలయంలో దొడ్డి పుష్ప అధ్యక్షతన ప్రథమ సమావేశం జరిగిన సంద ర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పనులు లేక పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్ళిన క్రమంలో అక్కడ ఇంటి పని వారుగా, వాచ్మెన్ వార్లుగా, ఇస్త్రిరి దారులుగా, రకరకాలుగా సేవ చేస్తున్న రజక వృత్తుదారులకి ఆర్థికంగా ప్రభుత్వపరంగా ఏమి ఆదుకోవడం లేదని, ఇప్పుడైనా కూటమీ ప్రభుత్వం వెంటనే రజకు వృత్తిదారులకి న్యాయం చేయాలని వారు అన్నారు. రజకులకి సామాజిక రక్షణ చట్టం ప్రభుత్వం వెంటనే ఏర్పాటుచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో రజకులకు సంబంధిం చిన అన్ని దోబీ పోస్టులు రజక వృత్తిపరమైన కాంట్రాక్టులు రజకులకే చెందే విధంగా కృషి చేయాలని ,రజక సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రజక విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలు, 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన బడ్జెట్ షట్టసభల ద్వారా పొందే విధంగా అమలు చేయాలని, ఇల్లు, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథ కాలు ఇవ్వాలని, వాషింగ్‌మిషన్లు సబ్సిడీతో ఇవ్వా లని, గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇవ్వాలని, ఇస్త్రీదారులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు కల్పించాలని తదితర డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని వారు అన్నారు. అనంతరం పట్టణ కన్వినింగు కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగినది. కన్వీనర్ గా దొడ్డి పుష్ప, కో కన్వీనర్ గా సిరివెళ్ల కుమారి, వీరగళ్ల రమణమ్మ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తిదారుల సంఘం నాయకులు దద్దనాలశ్రీను, స్వర్ణ చిన్నక్క, ఎం రంగ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# టివిఎస్ కంపెనీకి 50మంది 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక



కందుకూరు,మేజర్‌న్యూస్: రెండు లక్షల నలభై వేల రూపాయల వార్షిక వేతనంతో 50 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు టివిఎస్ బ్రేక్స్ ఇండియా లిమిటెడ్ కి ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కంపెనీ హెచ్ఆర్ రాజమోహన్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 64 మంది విద్యార్థులు హాజరుకాగా 50 మంది ఉద్యోగార్హులుగా నిర్ణయించారని డాక్టర్ విజయ్ తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా ఎంపికైన వారు చెన్నైలోని టివిఎస్ కంపెనీలో జాయిన్ కావలసి ఉంటుందని రాజమోహన్ పేర్కొన్నారు. డిగ్రీ వచ్చేవరకు నెలకు 14 వేల వేతనంతో పాటు ఉచిత రవాణా వసతి కల్పిస్తుందన్నారు. డిగ్రీ కంపెనీకి అందించగానే ఏడాదికి రెండు లక్షల వేతనానికి ప్రమోట్ చేస్తామని హెచ్ఆర్ వెల్లడించారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి ఒకేసారి 50 మంది ఎంపిక కావడం కాలేజీ విద్యార్థుల సమర్థతకు తార్కానమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేసారు. ఇంటర్వ్యూ కార్యకలాపాలను కాలేజీ అకాడమిక్ ఇంచార్జ్ ఎస్ఎం మీరావలి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే. కోటయ్య ప్లేస్మెంట్ కార్యాలయ ఇంచార్జ్ సుమలతలు పర్యవేక్షించారు.

## దీక్షాపరులకు అన్నదానం

అద్దంకి మేజర్‌న్యూస్:రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదినం పురస్కరించుకొని శ్రీ గంగా వింధ్యా వాసినీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం (వేయి స్తంభాల గుడి)లో మాల వేసుకున్న దీక్షపరులకు అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు.

అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకాని అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవానీ, ఆంజనేయ, శివ, వెంకటేశ్వర స్వామి మాలదారులు సుమారు 1000 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి పట్టణ నాయకులు దోప్పలపూడి దుర్గాప్రసాద్ బిళ్లపాటి రామాంజనేయులు సహకారం అందించారు.



# ఘనంగా బిజెపి నాయకులు దివంగత ముప్వల శ్రీహరిరావు జయంతి



పొదిలి, మేజర్‌న్యూస్: సీనియర్ బీజేపీ నాయకులు, ఎస్వికెపి డిగ్రీ కళాశాల మాజీ అధ్యక్షులు ముప్వల శ్రీహరిరావు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్వి కె పి కళాశాల ఆవరణలోని శ్రీహరిరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి కే పి డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ జి.సి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు, అధ్యాపకులు మానవతా చైర్మన్, ముప్వల పార్థసారధి, మిగతా మానవతా సభ్యులు వారి యొక్క శ్రేయోభిలాషులు పాల్గొని పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళా శాల ప్రెసిడెంట్ జిసి సుబ్బారావు మాట్లా డుతూ ముప్వల శ్రీహరిరావు యొక్క గొప్పతనాన్ని, సేవలను గుర్తు చేశారు. ఆయన చుట్టుపక్కల కళాశాలలు లేని సందర్భంలో ఈ కళాశాల స్థాపించి ఎందరో నిరుపేదలకు విద్యాదానం చేసిన వ్యక్తిగా జిసి కొనియాడారు. శ్రావణి వెంకటేశ్వర్లు బిజెపినాయకులు శ్రీహరి రావు గురించి గొప్పగా మాట్లాడడం జరిగింది. అనంతరం ముప్వల పార్థసారధి ఆధ్వర్యంలో మిఠా యిలు పంపిణీచేశారు.

## సిమెంట్ రహదారి పనులు పరిశీలించిన టిడిపి నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో ఇటీవల శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి సహకారంతో రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన అంతర్గత సిమెంట్ రహదారి నిర్మాణ పనులను శనివారం మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక శివాలయం బజారులో చేపడుతున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ సిమెంట్ రహదారి పనులు నాణ్యతాయుతంగా త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలను మట్టిరహిత రహదారులుగా పూర్తిస్థాయిలో మార్చాలని ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు గౌరవ శాసనసభ్యులు సిఎస్ పురం గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి మూడుకోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అంతర్గత సిమెంట్ రహదారులు నిర్మించాలని గుత్తేదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పంచాయతీ ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, నాయకులు చావారమణయ్య, పాములపాటి నారాయణ, కొల్లుఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికి సభ్యత్వం నమోదు అవసరం: ఎస్.టి.ఆర్




హనుమంతునిపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లిగ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండలటిడిపిపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినిగం చేసుకోవాలని అన్నారు గ్రామాల్లో 100% నమోదు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియజేశారుఈ కార్యక్ర మంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యల్నాటి చిన్న కోటయ్య, రాయ బాల కోటయ్య కుమ్మరి తిరుపతయ్య కొదమల తిమోతి యలనాటి బలరాం రాయ కోటేశ్వర్ సుమిత్ర తిరుపతిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ శాసన సభ్యురాలు పిడతల సాయి కల్పనా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక గిద్దలూరు నగర పట్టణం నందు మార్కెట్ యార్డ్ రైస్ మిల్లు ఎదురుగా ఆదిఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నడపబడుతున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఈరోజు అనగా 09/11/2024 తేదీ. కీర్తిశేషులు పిడతల రంగారెడ్డి గారి 107వ జయంతి సందర్భంగా, ఎస్ వి జూనియర్ కళాశాల సిబ్బంది విచ్చేసి పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిడతల సాయి కల్పనా రెడ్డి (మాజీ శాసన సభ్యురాలు) విచ్చేసి పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.మురళీకృష్ణ, ఎస్వి జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన క్లస్టర్ ఇన్చార్జ్ కాటూరి



పొదిలి మేజర్ న్యూస్ : ఓటుహక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా పొదిలి గవర్నమెంట్ హైస్కూల్ లోని 221,222,223,231,233 బూత్ లను టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కాటూరి నారా యణ ప్రతాప్ శనివారం పరిశీలిం చారు. ఎన్ని ఓటు హక్కు దరఖాస్తులు అందింది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్లా మహమ్మద్ గౌస్, బూతు లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్‌లో బిజీగా గడిపిన ఏలూరి, వేగేశన

ఒంగోలు, మేజర్‌న్యూస్: న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లు ఏలూరి సాంబశివరావు, నరేంద్ర వర్మ బిజీబిజీగా గడిపారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు వెళ్లిన ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను న్యూజిలాండ్ తెలుగు వాసులకు వివరించారు. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పారిశ్రామిక విధానాలను



వివరించారు. అలాగే విద్యుత్ శాఖ మంత్రి సిమియన్ బ్రౌన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అక్కడ విద్యుత్ విధానాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే న్యూజిలాండ్‌లో నూతన వ్యవసాయ సాగు విధానాలను అధ్యయనం చేశారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. న్యూజిలాండ్ పర్యటనలో ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులను కలుస్తూ పార్టీ అభివృద్ధికి ప్రణాళికలు, ఏపీ అభివృద్ధికి ప్రవాస భారతీయులు చేస్తున్న కృషి తదితరంశాలపై కీలకంగా చర్చించారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను బిజెపి న్యూజిలాండ్ నేతలు సోహన్‌మిట్టల్, శేఖర్ అగర్వాల్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూజిలాండ్ నేషనల్ పార్టీ ప్రతినిధులు శివ కిలారి, బాల వేణుగోపాల్ వీరం, టిడిపి న్యూజిలాండ్ కోఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ నేతలు మద్దుకూరి దిలీప్, అశోక్ గోరంట్ల, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి అసోసియేషన్ నాయకులు తదితరులు ఉన్నారు.






















## సీపీఐ పట్టణ కార్యదర్శిగా మామిడిబత్తుల అశోక్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సీపీఐ బాపట్ల పట్టణం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశంలో పట్టణ కార్యదర్శి గా మామిడిబత్తుల అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కౌన్సిల్ మెంబర్ వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈనెల 18 న సచివాలయాల వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భక్కా వెంకట రామకృష్ణారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు జె బి శ్రీధర్, పోలిరెడ్డి, ఫణీంద్ర, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## 9న దర్శిలో సీపీఎం 7వ మహాసభలు




దర్శి, మేజర్‌న్యూస్. సిపియం దర్శి 7వ మహాసభ నవంబరు 19న దర్శి లో జరుగుతుందని సిపియం నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు. సుందరయ్య భవనంలో ప్రచార మెటిరియల్ అయిన కరపత్రంలు, ఫోస్టర్స్ , జెండాలను సినియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలలో కేంద్రం , రాష్టంలో వచ్చిన కొత్త ప్రభుత్వాలు వాటి విధానాలు అవి ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయడం , ప్రజల పరిస్థితులు , నిత్యావసర ధరల పెరుగుదల , నియోజక వర్గ అభివృద్ధి , వ్యవసాయ , ఆర్ధిక పరిస్థితులు అంశాలను చర్చించి, నాయకులు కార్యకర్తలకు దిశ నిర్ధేశం చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు ఉప్పు నారాయణ , కె.వి పిచ్చయ్య , చిట్ల ఆదినారాయణ , సందు వెంకటేశ్వరరావు పాల్గొని ఆవిష్కరించారు

## అక్రమ మద్యం స్వాధీనం: ఇద్దరు అరెస్టు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తాయి పాలెం గ్రామంలో అక్రమంగా డిఫెన్స్ మద్యం సీసాలను 750 ఎం.ఎల్ పరిమాణం కలిగిన 9 మద్యం సీసాలను అమ్ముతున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచారు ముద్దాయిలతో సహ. ఈ దాడులలో బాపట్ల ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక, బాపట్ల, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక స్టేషన్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

## బావుడా చైర్మన్‌గా సలగల రాజశేఖర్ బాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రెండో విడత నామినేటెడ్ పదవులలో బాపట్ల జిల్లా తెదేపా అధ్యక్షుడు సలగల రాజశేఖర్‌కు బావుడా చైర్మన్ పదవి వరించింది ఈ సందర్భంగా సలగలను పలువురు అభినందించారు వారిలో బాపట్ల పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి తాడికొండ దయ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బడుగు నాగేశ్వరరావు, బాపట్ల టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్. పి. యలమంద, గొరుముచ్చు ఆనందరావు, భాష, వంశి, పరిష రమేష్, రామారావు, జిట్టా శ్రీనివాసరావు,చీరాల శ్రీనివాసరెడ్డి, మద్దాల ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1949లో స్థాపించి 75 సంవత్స రములు పూర్తయిన పిదప నిర్వహించిన వజ్రోత్సవ వేడుక లలో భాగంగా 1988 89 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులచే అద్భుతమైన డైనింగ్ హాల్ నిర్మాణము స్టీల్ టేబుల్స్ బహుకరణ భోజనశాల గ్రానైట్ తో సుమారుగా 5 లక్షల 20 వేలకు పైగా రూపాయలతో ఆధునికీకరించి తోటి పూర్వపు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఆగస్టు 4న ఫ్రెండ్షిప్ డే ఉత్సవాలలో భాగంగా మొట్టమొదట 1988-89 బ్యాచ్ విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలకు పునాది వేయడం జరి గింది. 2012 నుంచి ఇప్పటివరకు 13 సంవత్సరములు దిగ్విజయంగా పాఠశాల సేవలో పాఠశాల మౌలిక సౌకర్యాల కల్పనలో పాఠశాల విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ రూపేనా ఆర్థిక సహాయం అందించడంలో, 36 వేల రూపాయలతో వాటర్ ట్యాప్స్ నిర్మాణం చేయడంలో, 20 వేల రూపాయల తో స్టడీ మెటీరియల్, ప్రొజెక్టర్ విద్యార్థులకు బహుకరిం చడం తోపాటు పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు 1988-89 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల యొక్క సమిష్టి కృషి ఫలితం అని ఆ బ్యాచ్ విద్యార్థినీ, విద్యార్థులు తెలియజేశారు. మా 1988 -89 బ్యాచ్ సమన్వయకర్త పెరుమాళ్ళ. కోటి మోహన్ మరియు అనేక బ్యాచ్ పూర్వ విద్యార్థులకు మార్గ దర్శకత్వం చేసి పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించుటలో తగు సూచనలు ఇవ్వడంలో ముందుండి సమన్వయంతో మా స్నేహితుల యొక్క కలయకను నిర్విరామంగా పాఠశాలను అభివృద్ధి పరచడానికి మేమందరం భాగస్వాములు కావడం జరిగిందన్నారు.ఇంతటి మహోన్నతమైన అభివృద్ధి కార్యక్రమానికి పాఠశాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించడంలో మా బ్యాచ్ విద్యార్థులైన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ , గాయం. శ్రీనివాసరెడ్డి భోజనశాల ప్రాంగణం, మాజి మండలా ధ్యక్షు లు గాయం. శ్రీనివాసరెడ్డి గ్రానైట్, పమిడిపాటి. భక్త వత్సలం సాఫ్ట్వేర్ ఇంజనీర్, కెనడా , చింతల చెర్వు బాల నాగిరెడ్డి హైదరాబాద్ సేవలకు అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గాయం. శ్రీనివాసరెడ్డి, ఆదినా రాయణ రెడ్డి, భవనం. శ్రీనివాసరెడ్డి, దొండేటి. వెంకటేశ్వర్లు, కొప్పుల. వెంకటేశ్వరరెడ్డి, గాలెయ్య, అరవీటి సుబ్బయ్య, నాగేశ్వర రావు, సత్యనారాయణ, మాలపాటి. ఆదినారాయణ రెడ్డి, దేవిరెడ్డి. ఆంజనేయరెడ్డి, చలమారెడ్డి, బ్రహ్మయ్య, నాసర య్య, వెంకటేశ్వర్లు, .సత్తార్, తదితరులు 30 మంది పైగా పాల్గొన్నారు.

## రేపల్లె పట్టణ సీపీఎం కార్యదర్శిగా మణిలాల్ తిరిగి ఎన్నిక



రేపల్లే, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ నూతన పట్టణ కమిటీ ఏడుగురు సభ్యులు తో ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా తిరిగి సిహెచ్.మణిలాల్,పట్టణ కమిటీ సభ్యులుగా కె.ఆశీ ర్వాదం, కేవీ.లక్ష్మణరావు, జె.ధర్మరాజు,ఎన్. శివశంకర్, కె.ఝా న్సీ, బి.నాగరాజు,ఆహ్వానితులుగా యడ్లపల్లి కిషోర్ బాబు, కే.రమేష్,కే.వెంకట్ తదితరులు ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని భలోపేతం చేస్తేనే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు కల్పించవచ్చని అన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొం టున్న ప్రధాన మైన నాలుగు సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ప్రచారం నిర్వహి స్తున్న ట్లు తెలిపారు. ప్రధానంగా ధరల భారంతో ప్రజలు అల్లాడి పోతున్నారని చెప్పారు. పెరిగిన నిత్యవసర ధరలతో పాటు పేదలపై 18 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపుతున్నారని ఆవేదన చెం దారు. గత 20 సంవత్సరాలుగా దేశంలోనూ రాష్ట్రంలోనూ నిరుద్యోగం పెరిగిపో యిందన్నారు. చదువుకున్న యువత సరైన ఉపాధి లేక జీవనోపాధిక అల్లాడిపోతున్నారని వాపో యారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లేకపోవడం చేత యువత ప్రైవేటు రంగాల వైపుకు వెళ్లి కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాలలో కూరుకుపోయి బానిసత్వం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారం చేస్తున్న నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాలన్నారు. సమాజంలో పోర్న్ వీడియోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయని వీటిని అరికట్టేందుకు సైబర్ చట్టాలను బలోపేతం చేయాలని కోరారు. అత్యాచారాలు నిరోధకానికి ప్రభుత్వ వ్యవస్థలను భలోపేతం చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు.

## 11న మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సు జయప్రదం చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 11న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సులో మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆత్మీయ సమ్మేళనం సదస్సు గోడ పత్రికలను పట్టణ అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరవుతారని చెప్పారు. 30 ఏళ్ళ ఉద్యమం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల కోటయ్య మాదిగ, దాసరి బాబురావు మాదిగ, బలసాని లక్ష్మయ్య మాదిగ, కేసారపు ఆదాం మాదిగ, గోచిపాతల చిన బాబు మాదిగ, ఇంటూరి కిరణ్ మాదిగ, అంబటి సుబ్బారావు మాదిగ, వేశపోగు నాని మాదిగ, కుమ్మరి కుంట జకరయ్య మాదిగ, జీవయ్య మాదిగ, గోచిపోతల సుమన్ మాదిగ తదితరులు ఉన్నారు.

## సత్వర న్యాయం న్యాయసేవాధికార సంస్థ లక్ష్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, ఏ ఇతర కారణాల వల్లనైనా వెనుకబడిన వాళ్లకి న్యాయం అందకుండా ఉండే పరిస్థితులను రూపుమాపడానికి న్యాయ సేవాధికార చట్టం 1995 నవంబర్ 9న ఏర్పాటు చేశారన్నారు. ఈ చట్టం పురస్కరించుకొని సుప్రీం కోర్టు నుండి దిగున స్థాయి కోర్టు వరకు న్యాయ సేవాధికార సంస్థలు ఏర్పాటు చేసి వీటి ద్వారా పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడమే కాకుండా వారికి ఉన్న వివాదాలకు ప్రభుత్వం తరపున ఉచితంగానే న్యాయవాదిని నియమించి కేసులను న్యాయస్థానంలో నడిపించుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. లోక్ ఆదాలత్,న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలు, హెల్ప్ లైన్ 15100 నెంబర్‌పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో వినికిడి లోపం ఉన్న దివ్యాంగులకు న్యాయమూర్తి చేతులు మీదగా వినికిడి యంత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి మోహన్, వైస్ ప్రెసి డెంట్ బాల నారాయణ, న్యాయవాదులు పాశం పిచ్చయ్య, సాదు కొండలరావు, షేక్ సుమైర్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మానవత జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు, కనిగిరి అధ్యక్షులు టి.శ్రీనివాస్, సహా అధ్యక్షులు అరుణోదర్, సంస్థ సభ్యులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొప్పువారి వీధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక ఇంటిమీద దాడి చేసి వ్యభిచారం నిర్వహికులు బోయ నాగరాజు, సాలమ్మ అలాగే ఇద్దరు విటులు, ఇద్దరు బాధితులను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచారం నిర్వహికులు మీద కేసు నమోదు చేసిన గిద్దలూరు అర్బన్ సిఐ కే.సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి



గిద్దలూరు, మేజర్ న్యూస్: నగర పంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు కొంత మంది వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా డ్రైనేజీ కాలువ లు ఆక్రమించుకొని ఆక్రమణ బంకు లను షెడ్యూలను ఏర్పాటు చేసుకు న్నారు. ఈ సందర్భంగా నగర పంచా యతీ కమిషనర్ వెంకట దాసు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య, డ్రైనేజీ సమస్య కారణంగా అధికారులు హద్దులు గుర్తిం చి నోటీసులు కూడా జారీ చేశారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల సౌకర్యార్థం కోసం వారి సంక్షేమం కోసం ఆక్రమణం తొలగిస్తున్నాము. ఈ నెల 12వ తేదీ గడువు ముగిస్తుంది. ఆక్రమ ణదారులు స్వచ్ఛందంగా ఆక్రమ ణలు తొలగించాలి లేకుంటే 13వ తేదీ అనగా బుధవారం నగర పంచాయతీ సిబ్బందిచే తొలగించి చర్యలు తీసుకుంటామన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు శనివారం మండలంలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని శనివారం కనిగిరి రెవెన్యూ డివిజన్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి స్థానిక తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి తో కలిసి పరిశీలించారు. మండలంలోని పెదగోగులపల్లె, సి.యస్.పురంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి బూతుస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితా, ఫారం 6,7,8 సంభందించి దరఖాస్తులు స్వీకరణ గురించి అదేవిధంగా అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఓటర్ల జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే దరఖాస్తు తీసుకోవాలని ఓటర్ల నమోదులో ఎటువంటి అవకతవకలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి వెంట తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఓటు కోసం ప్రత్యేక ప్రచారం



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ఎన్నికల సంఘం వారి ఆదేశముల మేరకు బూత్ లెవల్ అధికారులచే శనివారం ఓటు కోసం ప్రత్యేక ప్రచారం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 147 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దారు పి. మురళి తెలిపారు. వచ్చిన ధరఖాస్తులలో కొత్త ఓటు కోసం ఫాం-6లు 10, డిలేషన్ కోసం ఫాం-7లు 25, తప్పుల సవరణకోసం ఫాం-8లు 112 వచ్చాయని ఆయన తెలిపారు. శనివారం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు అందుబాటులో ఉన్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆదివారం కూడా ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్‌లో డెవోప్స్‌పై వర్క్‌షాప్




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరపు విద్యార్థినీ విద్యార్థులకు రెండు రోజుల పాటు డెవోప్స్ (హ్యాండ్సమ్ ఎక్స్పీరియన్స్)పై వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ వర్క్ షాపునకు ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ ప్రమోద్.కే, శివప్రియ.జి, శ్రీధర్.సి పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు గిట్టు, అజూర్ డెవాప్స్, అజూర్ క్లౌడ్, టెర్రఫామ్, డాకర్‌పై తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగపు అధిపతి డాక్టర్ జెవి అనిల్ కుమార్,ఆర్టిఫిషల్ అండ్ మేషన్ లెర్నింగ్ అధిపతి ఏ.అమృతవల్లి, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఏ.రంగనాయకులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్‌లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ ఛాంపియన్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు హైస్కూల్ విద్యార్థులు కే.చరణ్ కుమార్, టి.శృతిలు జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈనెల 3, 4, 5వ తేదీల్లో నెల్లూరు జిల్లాలో జరిగిన అండర్ 17 రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరుపున బాల బాలికలు ప్రాతినిధ్యం వహించారు. ఎంపికైన క్రీడాకారులైన శృతి, చరణ్ కుమార్ లను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. హర్యానా రాష్ట్రం నందు జరగబోయే జాతీయస్థాయి హాకీ ఛాంపియన్ పోటీల్లో ఆయా విద్యార్థులు ప్రతిభ కనబరచాలని డీఈఓ కిరణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మైనంపాడు హైస్కూల్ హెచ్‌ఎం డివిఎల్ నరసింహారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఆయా విద్యార్థులను అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికుని వివాహ వేడుకలో నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు గొల్లపల్లి యోహాను వివాహవేడుకలో పంచాయతీ ప్రథమపౌరుడు షేక్ బుజ్జి(సర్పంచ్), బలభద్ర జాన్ బాబు, పలువురు నాయకులు పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకి చెందిన పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపులో అక్రమాలు: మాజీ ఎమ్మెల్యే అన్నా




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇటీవల ఆక్రమణల తొలగింపు విషయంలో అధికారులు ఒకే రీతిన కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి కోసం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం, ఆక్రమణల తొలగింపుకు మేము అభ్యంతరం చెప్పమని అన్నారు. కాలువలు హద్దుగా తీసుకొని ఎంక్రోచ్మెంట్ చేశారా? ప్రభుత్వ భూమిని గుర్తించి ఎంక్రోచ్మెంట్ చేశారా ? స్పష్టత ఇవ్వాలన్నారు. కాలువలను హద్దుగా చేసుకుంటే కాలువలు దాటి లోపలికి వెళ్లి బిల్డింగ్ ఎందుకు కూల్చారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇక్కడ మీరు పార్టీలను దృష్టిలో పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు అనేది ప్రజలందరూ గుర్తించారని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు.సబ్ కలెక్టర్, కమిషనర్ ఇతర అధికారులు ఈ విషయంలో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రెస్మీట్లో రాజకీయాలకు అతీతంగా ఎంక్రోచ్మెంట్ చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేను మరియు ప్రతిపక్ష పార్టీలు కలిసి మా వెంట వస్తే ఎక్కడెక్కడ ఎంక్రోచ్మెంట్ జరగలేదు, ఎక్కడెక్కడ ఎంక్రోచ్మెంటు జరగాల్సిన దానికన్నా ఎక్కువ జరిగిందో చూపిస్తానని స్పష్టత ఇచ్చారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎంపిపి కృష్ణారెడ్డి, తర్లుపాడు ఎంపీపీ సుబ్బారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మహిళా నాయకురాలు పోరుమామిళ్ళ విజయలక్ష్మి, కౌన్సిలర్లు ముంగమూరి శ్రీనివాస్, కొత్త కృష్ణ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, సిరాజ్, షేక్షా, పార్టీ నాయకులు రవి, ఉత్తమ్, గుంటక చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవ వేడుకలు




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 'అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం' నిర్వహించడం జరిగింది. రూట జిల్లా అధ్యక్షులు జనాబ్ షేక్ అన్వర్ బాష అధ్యక్షతన జరిగిన ఈ ఉర్దూ దినోత్సవంలో ఉర్దూ భాషా ప్రాముఖ్యత, ఉర్దూ భాషాభివృద్ధిపై చర్చించారు. ప్రముఖ కవి, ఉర్దూ రచయిత అయిన టువంటి డాక్టర్ మహమ్మద్ అల్లామ ఇక్బాల్ జయంతి సందర్భంగా ఈ అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవంను జరుపు కుంటారు. ఈ సందర్భంగా రూట అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ సమివుల్లా బాషా మాట్లాడుతూ ఉర్దు భాషా చరిత్ర, ఉర్దూ విద్య ఆవశ్యకత, ఉర్దూ కవులు, స్వాతంత్ర ఉద్య మంలో వారి సేవలను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపా రు. ఈ సమావేశంలో రూట కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ బాషా, సయ్యద్ సమీవుల్లా బాషా, పఠాన్ హిదాయతుల్లా ఖాన్, షేక్ బురాని పీరా, షేక్ ఇబ్రహీం, ఉర్దూ డెవలప్ మెం ట్ సొసైటీ అధ్యక్షులు పఠాన్ అబ్దుల్ వహీద్ ఖాన్, యు.టి. ఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వీరా రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీని వాసులు, ఉర్దూ ఉపాధ్యాయులు, ఉర్దూ విద్యార్డులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల్లోనే సాంకేతిక పరిజ్ఞానం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచ దేశాల్లో లేని సాంకేతికత భారతదేశంలోనే ఉంటుందని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని త్రిపురాంతకంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో శనివారం హైందవ శంఖారావ సన్నాహక సమావేశం జరిగింది. ఈ హైందవ శంఖారావ సన్నాహక సమావేశం ఆర్..ఎస్..ఎస్ విశ్వహిందూ పరిషత్ ఎస్ఎస్ఎఫ్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చీతిరాల గురుస్వామి ఆచారి రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇతర దేశాల్లో టెక్నాలజీ ఎంతో ఉంది అని చెప్పుకోవడం తప్ప భారతదేశంలో ఉన్న సాంకేతికత పరిజ్ఞానం అన్ని విధాల తెలుసుకోవలసిన జ్ఞాన బోధ భారతదేశ దేవాలయాల్లోనే ఉందని రామకృష్ణ అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరు డిసెంబర్ 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ సమ్మోహన కార్యక్రమానికి ప్రతి కుటుంబంలోని ఒకరైనకనీసం ఒకరైన కనీసం విజయవాడ జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి అందరూ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## 2025 మార్చి నాటికి పీఎం ఏవై మొదటి విడతలో మంజూరైన గృహాలు పూర్తి చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పిఎంఏవై కింద మొదటి విడతలో మంజూరైన గృహాలు 2025 మార్చి నెలకి నాటికి పూర్తి చేయాలని సింగ్ వెల్లడించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకరితో ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో గతంలో మొదటి విడతలో 877 గృహాలు మంజూరైనాయని అందులో 304 గృహాలు పూర్తి చేసినట్టు ఆయన సందర్భంగా తెలిపారు. అయితే 476 గృహాలు వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు అయితే 130 గృహాలు మాత్రం ఇంతవరకు మొదలుపెట్టలేదన్నారు. ఈ గృహాల విషయాల్లో లబ్ధిదారులు నిర్లక్ష్యం కారణంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించలేకపోయారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత 2025 మార్చి నెలాఖరు నాటికి గృహాలు నిర్మాణ పనులు పూర్తి చేయాలని లేని పక్షాన బిల్లులు నిలిచిపోతాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ విష యంపై గతంలో మండల స్థాయి అధికారులు హౌసింగ్ డే కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది అని హౌసింగ్ ఏఈ తెలిపారు.

# ఎడ్లూరుపాడు జై జై కండ్రిక గ్రామాలలో రైతులకు శిక్షణ



జరుగమల్లి, మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలో రైతులకు పొగాకుకి బదులుగా పద్యమాయ పంట సాగు గురించి అనే అంశంపై శిక్షణ కార్యక్రమం చేపట్టినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి చేపట్టారు. మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంటకు పద్యమాయ పంటలు చేసుకోవాలని అపరాలో సాగును పెంపొదించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. పొగాకు పంట పండించడం వలన పొగాకు వినియోగం పెరిగి అందులో ఉండే నికోటిన్ వల్ల మానవాళి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని అందువల్ల అందుకు బదులుగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు లాభాలు వచ్చే అపరాలు చిరుధాన్యాలు వైపు రైతులకు మగ్గు చూపాలని సూచించారు. రాబోయే రోజుల్లో మానవాళి ఆరోగ్యం ఉండాలని అంటే చిరుధాన్యాల అవసరం ఎంతో ఉందని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు.

### పశువులకు చర్మవ్యాధి సోకకుండా

## జాగ్రత్తలు తీసుకోవాలి



కొండేపి, మేజర్‌న్యూస్: లంఫిస్కిన్ డిసీజ్ ముద్ద చర్మవ్యాధి మండలంలో గల తెల్ల పశువులు (ఆవులు, ఎద్దులు) ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున తప్పని సరిగా ముందు జాగ్రత్త చర్యగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవలసినదిగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవి కుమార్ శనివారం తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు మండలంలో గల అన్ని రైతు సేవా కేంద్రాలు గ్రామీణ పశు వైద్యశాల ముప్పవరం మూగ చింతల పశువైద్య డిస్పెన్సరీ కె.ఉప్పలపాడు, పశు వైద్యశాల కొండపి నందు అందుబాటులో ఉన్నాయి. పశు పోషకులు అందరూ తమ వద్ద గల తెల్ల పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి ముద్ద చర్మ వ్యాధి నుండి రక్షణ కల్పించవలసినదిగా కోరారు.

## శిద్ధా సూర్య ప్రకాశ్రావుకు ఘన సత్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: 2025 సంవత్సరానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా ఇరుకుల. రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా పారిశ్రామికవేత్త శిద్ధా సూర్య ప్రకాష్ రావును హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలులో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన శిద్దా సూర్య ప్రకాశరావును వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, క్లబ్ నాయకులు కలసి సత్కరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



టంగుటూరు, మేజర్‌న్యూస్: సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు కరపత్రాలను టంగుటూరులో ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం టంగుటూరు ఏరియా కమిటీ కన్వీనర్ టీ. రాము మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోకపోవటం దుర్మార్గమన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించటంలో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫల మయ్యాయని ఆరోపించారు. మన జిల్లాలో వెలుగొండ, సంగమేశ్వరం ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.మోజెస్, కే.శ్రీనివాసరావు, ఎం.యానాది, టీ.పాపారావు, జి.సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: గేదెను ఢీకొని కారు బోల్తా పడిన రోడ్డు ప్రమాదంలో ఓరుసు పార్వతి50 అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారము విజయవాడ నుండి దైవ దర్శనం కోసం తిరుపతి వెళుతున్న ఏపీ 16డియఫ్ 5859 నెంబర్ గల కారులో ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. వీరిలో నలుగురు మహిళలు, ఇద్దరు మగవారు, ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. కారు వేగంతో సూరారెడ్డిపాలెం, ఐఓసీ మధ్యలోకి రాగానే ఆ ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గేద మృతి చెందటంతో ఇది తెలియని కారు డ్రైవర్ కారుతో మృతిచెందిన గేదెను ఢీకొట్టడంతో కారు బోల్తా పడినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒరుసు పార్వతి సంఘటన స్థలంలో మృతి చెందినట్లు తెలిపారు. మిగతా ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. క్షేమంగా ఉన్న ప్రయాణికులను పోలీసులు ధైర్యం చెప్పి వారికి సహాయ పరిచర్యలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మా కుటుంబాలు వీధిన పడకుండా చూడండి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆటో నగర్ యూనియన్ నాయకులు వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరి గోడకు ఆనుకుని గత 18 సంవత్సరాలుగా వివిధ రకాల మెకానిక్లు, ఎలక్ట్రీషన్స్, చేతివృత్తి బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాము అయితే ప్రహరీ గోడ కట్టాలని మమ్మల్ని వైద్యశాల అధికారులు తక్షణమే ఖాళీచేయమని నోటీసులు ఇచ్చారు కాబట్టి ఉన్నపలంగా మేము ఎక్కడికి వెళ్లాలని వారు ఎమ్మెల్యే దగ్గర వాపోయారు. ఈ చర్య వల్ల మా కుటుంబాలు రోడ్డున పడతాయని ప్రత్యామ్నాయంగా మాకు ఎక్కడకచోట స్థలం చూపించాలని లేకపోతే 60 కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆయనకు చేప్పడం జరిగింది అందులకు స్పందించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధికారులతో మాట్లాడి మీకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు స్వామి వారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్ర సందర్భంగా స్వామివారికి మాస కల్యాణోత్సవము జరిగినది. ఈ కళ్యాణంలో 25 మంది జంటలు కళ్యాణ దంపతులుగా వ్యవహరించారు. సుమారు 350 మంది భక్తులకు కమిటీ వారు అందరికీ కూడా అన్న ప్రసాదము ఏర్పాటు చేశారు. శనివారం కోటి సోమవారాలు కనుక విశేషమైన పర్వదినం సందర్భంగా సుమారు ఒక వెయ్యి మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ముద్దాయిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం కారుమంచి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలు గో తరగతి విద్యార్థిని లైంగిక వేధింపులలో ముద్దాయిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సింగరాయకొండ సిఐ హజరత్తయ్య తెలిపారు. రెండు రోజుల క్రితం ఒంగోలు రిమ్స్ నుంచి మైనర్ బాలిక విషయంలో సమాచారం వచ్చిందని ఆయన తెలిపారు. శనివారం సదరు బాలిక తల్లి ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. బాలిక పూర్తి సమాచారము ఇంకా రావలసి ఉన్నదని తెలిపారు. సెక్షన్ 23 పోక్స్ చట్టం ప్రకారము దర్యాప్తు చేసి ముద్దాయిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హజరత్తయ్య తెలిపారు.

# కేసులు పెడితే ప్రశ్నించడం మానేస్తామా: ఎమ్మెల్యే తాటిపర్తి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కేసులు పెడితే నిజం మాట్లాడడం మానేస్తామా అని ఆయన ప్రశ్నించారు. గత నెల 18వ తేదీ లోకేష్ మీద పోస్ట్ చేసినటువంటి పోస్టుకు ఇప్పుడు నోటీసులు పంపడమేంటని ఆయన అన్నారు. ఎర్రగొండపాలెంలో అధికార పార్టీ బడా నాయకులు వెనకుండి ఒక దళితుడిచేత నాపై కేసు పెట్టించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. మీరు నా మీద కేసులు పెట్టి అనగదొక్కాలని చూస్తే వాటికి పదింతలుగా మీరు చేసే అక్రమాలపై పోరాడుతామని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ సొంత పార్టీ కార్యకర్తలే ఒక పోస్ట్ కు లక్ష రూపాయలు అడిగారని ఆయన ఎద్దేవా చేశారు ఈ మధ్యన దొరికినటువంటి రెండు లారీల బియ్యం, వంద రూపాయలు టిప్పుకు మట్టి అమ్ముకుంటూ మీరు చేస్తున్నటువంటి అక్రమాలకు త్వరలోనే అడ్డుకట్ట వేస్తామని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అదేవిధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యే నైన నాకు అవినీతి అక్రమాలపై మాట్లాడే హక్కు లేదా అని ఆయన అన్నారు. ఏదైనా ట్విట్టర్లో పోస్ట్ చేస్తే ఆ పోస్టు పైన క్రింద మీ పార్టీ నాయకులు అసభ్య పదజాలంతో పెడుతున్నటువంటి మెసేజ్‌లపై మీరు ఏ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

## మండవ మురళీకృష్ణకు సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం కమ్మవారి సేవా సంఘం నూతన అధ్యక్షులుగా నియమితులైన ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణను ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ, దళిత యువజన జాగృతి, బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నిర్మల్ నగర్ లోని ఆయన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో జెఏసి సభ్యులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సూర్య శ్రీ దివ్యంగులా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి సేవా చేస్తున్న వ్యక్తి మండవ మురళి కృష్ణ అని కొనియాడారు. కమ్మ వారి సేవా సంఘం ద్వారా అణగారిన వర్గాల వారికి కూడా చేయుతను అందించాలని కోరారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకానికి పూర్తి న్యాయం చేస్తానని అన్నారు. కమ్మవారి సేవా సంఘం ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత యువజన జాగృతి రాష్ట్ర కోఆర్డినేటర్ రెబ్బవరపు ప్రేమ్ కుమార్, యువజన జాగృతి జిల్లా అధ్యక్షులు రాజీవ్, మాల మహానాడు నాయకులు బత్తుల సుబ్రమణ్యం, విద్యార్థి జేఏసీ అధ్యక్షులు కరుణాకర్, బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు మార్క్, జెఏసి నాయకులు కార్తీక్ సూర్య, కృష్ణ, బూస్ట్, శ్రీనివాస్ లోకేష్, కమ్మవారి సేవా సంఘం లీగల్ అడ్వజర్ బొద్దులూరి ఆంజనేయులు, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ స్పెషల్ డ్రైవ్ పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు కలెక్టర్ ఆదేశాలతో శని, ఆదివారాలలో నిర్వహించాల్సిన ఓటర్ల సవరణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి తాటిచెర్ల గ్రామంలోని పోలింగ్ బూత్‌లో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఓటర్లందరూ ఈ ఓటర్ల సవరణ కార్యక్రమంలో తమ ఓటర్ కార్డులో ఓటర్ పేరు, ఇంటి నెంబరు, పాత ఫోటోల స్థానంలో కొత్త ఫోటోలు ఏర్పాటు చేసుకోవడం, వీటన్నిటితో పాటు 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించినందున, మండలంలోని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. అలాగే సిబ్బందితో ఏ ఏ రకమైన సవరణలకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో తాసిల్దార్ వెంట డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# 12న 247వ గీతా జ్ఞాన కర్పూర యజ్ఞం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఈనెల 12వ తేదీన 247వ గీతాజ్ఞాన కర్పూర యజ్ఞం నిర్వహించబడుతుం దని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లే అరుణ కుమారి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం ఆశ్రమంలో చాతుర్మాస్య వ్రత దీక్ష సమాప్తి,కర్పూర యజ్ఞము జరుగుతున్న నేపథ్యంలో ఉదయం 9 గంటలకు విశ్రాంత ఉపాధ్యాయులు మాజేటి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన గావిస్తారన్నారు.కర్పూర యజ్ఞ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బాపట్ల(తపోవనం) వాసుదేవ స్వామీజీ, ముఖ్యఅతిథిగా గుం టూరు, కృష్ణా జిల్లాల దాస సాహిత్య ప్రాజె క్టు తిరుమల-తిరుపతి దేవస్థాన ముల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు (వాసు) విచ్చేస్తారన్నారు.గీతా గ్రాన కర్పూర యజ్ఞంలో కుంచె నగేష్ కుమార్-లక్ష్మీ సరోజ, మానేపల్లి జగదీష్-కరుణ గాయ త్రి,పాలకుర్తి మనో హర్-మాధవి దంప తులు పాల్గొని పూజలు నిర్వహి స్తార న్నారు. మధ్యాహ్నం గం12 లకు కార్తీకదీపోత్సవం, అనంతరం సమారాధన కార్యక్ర మాలు జరుగుతాయని అరుణ కుమారి తెలిపారు.

## రాజశేఖర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన చీరాల



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల అర్బన్ డవలప్మెంట్ చైర్మన్ గా నియమితులైన బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షులు సల గల రాజశేఖర్ బాబును కర్లపాలెం మం డలం ఎట్రావారిపాలెం గ్రామ టీడీపీ నాయకులు చీరాల శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువా పులమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దాల ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం ప్రజాపోరు కరపత్రాలు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపి యంపార్టీ అధ్వర్యంలో చేపట్టే ప్రజా పోరు కార్యక్రమం కరపత్రాలు సిపియం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలుగ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎస్ పురం పట్టణంలో పలువురికి కరపత్రాలు అం దించి అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను విస్మరించి సామాన్యులకు పెనుభారం పడే విధంగా నిత్యావసర వస్తువుల ధర లు విపరీతంగా పెరిగినా తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపియం కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక కోటి సోమవారం పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం రామాలయం గుడి వద్ద బండ్రెడ్డి రజని కార్తీక కోటి సోమవారం సందర్భంగా కోటి దీపోత్సవం కార్యక్రమం చేసి భక్తులకు వైభవ లక్ష్మి పూజ వైభవ పుస్తకాలు పంచటం జరిగింది.

# విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు



బాపట్ల మేజర్ న్యూస్: న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో బాపట్ల సూర్యలంక రోడ్డులో ఉన్న ఎస్టి కాలేజ్ బాయ్స్ హాస్టల్ నందు ఉన్న హాస్టల్ విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ న్యాయ అవగాహన సదస్సుకు ప్యానల్ లాయర్స్ భీమా లీలా కృష్ణ, అంగలకుదురు నటరాజ్, పారా లీగల్ వాలంటీర్లు కనపర్తి రాజారావు, పొందగల ప్రసాద్ రావు, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు లోక్ అదాలత్, లీగల్ ఎయిడ్, నల్సా హెల్ప్లైన్ 15100 గురించి అవగాహన కల్పించడం జరిగింది. లోక్ అదాలత్ అనేది భారతదేశంలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం సుదీర్ఘ వ్యాజ్యం అవసరం లేకుండా పరస్పర అంగీకారం, రాజీ ద్వారా వివాదాలు పరిష్కరించబడుట, లోక్ అదాలత్ యొక్క ప్రాథమిక లక్ష్యం ప్రజలకు సత్వర న్యాయం అందించటం దీని ముఖ్య ఉద్దేశం. న్యాయవాదిని నియమించుకోలేని వ్యక్తులకు ఉచిత న్యాయ సేవలను అందించుట, న్యాయ సహాయం యొక్క ఉద్దేశం ప్రతి ఒక్కరూ వారి ఆర్థిక పరిస్థితుల్లో సంబంధం లేకుండా న్యాయం, చట్టపరమైన ప్రాతినిధ్యాన్ని పొందేలా చేయటం, దారిద్య రేఖకు దిగువన లేదా పరిమిత ఆదాయం, వనరుల వంటి నిర్దిష్ట ఆర్థిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండే వ్యక్తులకు న్యాయ సహాయం చేయబడును, ఇతర చట్టాల పట్ల ప్యానల్ లాయర్లు అవగాహన కల్పించడం జరిగింది.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి




- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయరాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా హామీని అమలు చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయరాజు అన్నారు. నగరంలోని ఎన్‌టిఆర్ కళా క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో దళిత ఉద్యోగుల యునైటెడ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అనుమతిని సాధించడంలో ఉన్న ప్రాధాన్యతపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయరాజు గద్దపాటి మాట్లాడుతూ దళిత క్రైస్తవుల కోసం ఎస్సీ హెూదా ఒక అత్యవసరమైన పరిష్కారమని హితవు పలికారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన మత స్వేచ్ఛ హక్కులిపై ప్రత్యేక దృష్టి సారించారు. 2007లో భారత ప్రభుత్వానికి సూచించిన లిరంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులుపై గద్దపాటి ప్రస్తావించారు. ఈ కమిషన్, అన్ని మతాలలో ఉన్న దళితులకు ఎస్సీ హెూదా కల్పించాన్నారు. ప్రస్తుతం ముస్లిం, క్రైస్తవ దళితులకు ఎస్సీ హెూదా లేకపోవడం, భారత రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వం, న్యాయం లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులు ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం దేశంలోని లక్షలాది దళిత క్రైస్తవులకు న్యాయం అందకుండా చేస్తున్న దురవస్థని నొక్కిచెప్పారు. ఈ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ సూచనలు అమలు చేయకపోవడంతో, వాటి ప్రామాణికతను పరిశీలిస్తూ, మళ్లీ అధ్యయనం చేసే ఉద్దేశంతో ఏర్పాటయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎన్నికల సమయంలో టిడిపి హామీ ఇచ్చిన దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా హామిని నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై తమ ద్వంద వైఖరి మానుకొని దశాబ్దాలుగా వివక్షకు గురవుతున్న దళితలుకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఆర్ఎస్ సెల్వాన్ రాజ్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగసంఘాల నాయకులు ఎలక్ట్రిసిటీ డిఈ సుధీర్, పాలపర్తి విజేష్ రాజ్, విశ్రాంతి ఆర్ఎస్ఐ తిమోతి, పాలపర్తి ఆల్బర్ట్ మాథ్యూస్, బిషప్ సంసన్, గూడూరి రవి కుమార్ పాస్టర్, కె. డేవిడ్ రాజు, కె. పెద్దన్న, ఎంఈఎఫ్ యేసు దాస్, విజయేంద్ర బహుజన, రాయపాటి జగదీష్, పాలపర్తి మోహన్, పాస్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి:రాజీవ్‌గాంధీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఉజ్వల భవిష్యత్తులకు బాటలు వేసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి, ఏపిఇన్‌చార్జ్ రాజీవ్‌గాంధీ సూచించారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. బాలచంద్రుడు ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులో 'యువత మేలుకో....డ్రగ్స్ వదులుకో' ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని రాజీవ్ గాంధీ ప్రారంభించారు. స్థానిక మంగమూరు జంక్షన్ నుండి గద్దలగుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో మార్గమధ్య లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి, టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పిల్లలు చదువుకునే రోజుల నుండే డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని, దీంతో వారి జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్‌కు పిల్లలు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. డిసీసీ అధ్యక్షులు సైదా మాట్లాడుతూ యువత మత్తుకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు నాగలక్ష్మీ, ఉద్దంటి మల్లిఖార్జున, బొడ్డు సతీష్, ఎన్ఎస్‌యుఐ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు అండగా ఉంటాం

**టూరిజం ఛైర్మన్ నూకసాని, రక్తదాత మక్కెన థామస్‌కు ఘనసత్కారం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 89వ నెలనెల కార్యక్రమాలు నేడు ఒంగోలులో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం వారిచే పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన డా. నూకసాని బాలాజీకి అలాగే 72 సార్లు రక్తదానం చేసి ఎందరికో ప్రాణదానం చేసిన టువంటి మక్కిన థామస్‌కి రంగభూమి కళాకారులచే ఆత్మీయ సత్కారం చేశారు. చందు డాన్స్ అకాడమీ చిన్నారులు ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కళాకారులు అన్న కళలు అన్నా అపారమైన గౌరవం ఉందని కళాకారులకు మళ్ళా మంచి రోజులు తిరిగి వచ్చాయని తెలిపారు. థామస్ మాట్లాడుతూ రక్తదానం ఎన్నిసార్లు అయినా చేయచ్చని రక్తదానం చేస్తే మనకు ఇబ్బందీ అనే అపోహ జనాల్లో ఉందని, దాన్ని మానుకొని ఎన్నిసార్లు రక్తదానం చేస్తే అంత మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలియజేశారు. ఆ తరువాత పద్మశ్రీ ఘంటసాల కళాపరిష ఒంగోలు లక్ష్మీ తులసి బృందంచే స్వరాభిషేకం (సినీ సంగీత విభావరి) ప్రేక్షకులను అలరించింది. గాయనీ గాయకులు లక్ష్మీ తులసి యు. కోటేశ్వరరావు, తాళ్లూరు శ్రీదేవి, యశోద, గుర్రం శివప్రసాద్, విజయకుమార్, ఆకుల శ్రీను ఆలపించిన గీతాలు ప్రజలను మంత్రముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమ వ్యాఖ్యాతగా ఎస్కే బాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగభూమి కళాకారుల సంఘం అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ కోశాధికారి దేనువకొండ సుబ్బయ్య కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఏల్చూరి అనంతలక్ష్మి కె.వి రంగారావు మాకా ఆంజనేయులు, దిగ్విజయ్, జాలాది మోహన్, యం.వి.వి. పి.బాబురావు, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేస్‌లో ఇన్ఫోసిస్ ఏఐ సర్టిఫికేషన్‌పై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సంస్థ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ప్లాట్ఫామ్స్ సహకారంతో అప్లై జనరేటివ్ ఏఐ కోర్సును ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పృథ్వి ఆదిశేష ఐశ్వర్య రాజీవ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పృథ్వి ఆదిశేష మాట్లాడుతూ ఈ సర్టిఫికేషన్ ప్రోగ్రాంలో చివరి ఘట్టంలో ఓపెన్ ఏఐ జిపిటి త్రీ మోడల్స్ అండ్ ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌పై కోర్స్ నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇన్ఫోసిస్ తరఫున సర్టిఫికేషన్ అందజేస్తామని వారు తెలియజేశారు.

మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని సర్టిఫికేషన్ పూర్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అక్కేష్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గిరిబాబు, కాలేజీ లెవెల్ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ కన్వీనర్ కే.స్వర్ణలత, కోఆర్డినేటర్స్ ఎస్.సునీత, అధ్యాపకులు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
### సివిల్ జడ్జి ప్రత్యూష

పొదిలి, మేజర్ న్యూస్ : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పొదిలి కోర్టు సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మిస్ వి. శ్రీ ప్రత్యూష అన్నారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా స్థానిక బిసి బాలికల వసతి గృహంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి, ఫోక్సో చట్టంపై వివరించారు. ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందచేసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: శనివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రముఖ టిడిపి నాయకులు, నరసరావుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు, మాజీ మార్కెటింగ్ యార్డ్ ఛైర్మన్, కడియాల రమేష్ జన్మదినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సమక్షంలో కేక్ కట్ చేశారు. తదుపరి నలుగురు దివ్యాంగులకు 4 ట్రై సైకిళ్లను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్ చేతుల మీదుగా దర్శి టౌన్, ఎల్‌పి రోడ్‌లోని డా.గొట్టిపాటి లక్ష్మి నివాసం నందు ఉచితంగా అందజేశారు. ఈ ట్రై సైకిల్లను గొట్టిపాటి భరత్ ఎలక్షన్స్‌లో విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చిన హామీమేరకు అస్పిట్ సంస్థ సహకారంతో శనివారం ముండ్లమూరు మండలంలోని దాసరి లతానీయులు (పసుపుగళ్ళు-చింతలపూడి), రావి కోటేశ్వరరావు (శంకరాపురం), తాళ్లూరు మండలాలోని బొజ్జ యోనేష్ (నాగంబొట్ల పాలెం), బొజ్జ నరసయ్య (నాగంబొట్ల పాలెం) 4గురికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ హెూదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హరిచంద్ర పాత్ర నటనలో అమరజీవి డి.వి సుబ్బారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ వీరాంజనేయ నాట్యమండలి ఒంగోలు వారి ఆధ్వర్యంలో స్వర్గీయ డి.వి. సుబ్బారావు (సత్య హరిచంద్ర ఫేమ్)35 వ వర్ధంతి కార్యక్రమాలు నేడు ఒంగోలులో నెల్లూరు బస్టాండ్ సెంటర్లో గల అయన విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు శీ వీరాంజనేయ నాట్యమండలి కార్యదర్శి మాక ఆంజనేయులు గారు మాట్లాడుతూ హరిచంద్ర పాత్ర ద్వారా తనకంటూ ఒక గుర్తింపును సాధించుకున్న ఒక గొప్ప నటుడు డి.వి సుబ్బారావుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగభూమీ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ కోశాధికారి ధెనువకొండ సుబ్బయ్య, పౌరాణిక రంగస్థల నటులు యేసురత్నం, కట్ట వెంకటేశ్వర్లు, కనుమల రాఘవులు, మిట్నసల శాంతరావు, హార్మోని కళాకారుడు వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక ఏబీఎన్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయక కలయిక శనివారం ఏబీఎన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. కళాశాల 1970-1972 సంవత్సరం మొదటి బ్యాచ్ ఇంటర్మీడియట్ విద్యార్థులు 53 సంవత్సరాల తర్వాత హాజరై కళాశాలలో చదువుకున్న కాలంలో తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అందరూ ఎంతో భావోద్వేగాలతో వారి వారి అనుబంధాలను పంచుకున్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం హాజరయ్యి కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాలో స్థిరపడినటువంటి పూర్వ విద్యార్థి డి.రవీంద్ర ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి పదివేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా డి.రవీంద్రని తోటి పూర్వ విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలోని విద్యార్థిని విద్యార్థులు కూడా పాల్గొని పూర్వ విద్యార్థులను గౌరవించుకున్నారు.

## నామినేటెడ్ పదవుల్లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడికి దక్కని చోటు

**- ఆవేదన చెందిన భార్య మాధవి -**

పొదిలి, మేజర్‌న్యూస్: పని చేసే నాయకున్ని టిడిపి అధిష్టానం గుర్తించక పోవడం, కష్ట కాలంలో పార్టీని నమ్ముకొని కార్యకర్తలకు అండగా నిలిచిన రాష్ట్ర కార్యదర్శి అయినా తన భర్త గునుపూడి భాస్కర్ కు నామినేటెడ్ పదవి దక్కకపోవడంపై గునుపూడి మాధవి ఆవేదనను వ్యక్తం చేశారు. 42 సంవత్సరాల నుంచి ఎన్నో సమస్యలు ఎన్నో కష్టాలను ఎదుర్కోవడం తోపాటు ఒడిదురుకుల్లో కూడా తెలుగుదేశం పార్టీ వెన్నంటే ఉండి ఎంతో ఓర్పుతో కార్యకర్తలకు ధైర్యం చెప్పి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గునుపూడి భాస్కర్ కి సముచిత స్థానం కల్పించలేకపోయారని భార్య కన్నీరు పెట్టుకుంది. ఆర్యవైశ్య కులంలో పుట్టినందుకేనా ఆయనకు పదవి దక్కపోవడానికి కారణమా అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.